సప్తగిరి రియల్ ఎస్టేట్

# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com

సంపుటి : 19 | సంచిక : 87 | వెల : 4 | బుధవారం 12 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

☛రోబోలను రంగంలోకి దింపిన అధికారులు

/నాగర్‌కర్నూలు,మార్చి11: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ



ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని మిగతా 2లో...

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

☛దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన

☛గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం

☛కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ములుగు,మార్చి11: తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50



లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ మిగతా 2లో...

## శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

5కోట్ల నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు




/హైదరాబాద్,మార్చి11: శ్రీచైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు వరుసగా రెండోరోజూ కొనసాగాయి. మాదాపూర్ లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మిగతా 2లో...

## పునర్విభజనతో ఏపి, తెలంగాణలో 8 లోక్‌సభ సీట్లు గల్లంతు



☛జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలకు నష్టం

☛తెలుగు రాష్ట్రాలు 8 లోక్‌సభ సీట్లు కోల్పోతాయి: కాంగ్రెస్ వ్యాఖ్య

న్యూఢిల్లీ,మార్చి11: పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మంగళవారం స్పందిస్తూ. కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు జరిపిన, మొత్తం సంతానోత్పత్తి రేట్లను తగ్గించిన రాష్ట్రాలను ఆ ప్రక్రియ 'శిక్షించడమే' అవుతుందని వ్యాఖ్యానించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్‌లో తొమ్మిది రాష్ట్రాల సంగతిని ప్రధానంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టిన పక్షంలో ఆ తొమ్మిది రాష్ట్రాలు ఒక్కొక్కటి ఒకటి నుంచి ఎనిమిది వరకు లోక్‌సభ సీట్లను నష్టపోవచ్చునని, కానీ ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు 11, 10 సీట్లను అధికంగా పొందగలవని ఆయన తెలిపారు. 'సీట్లు నష్టపోయే రాష్ట్రాలు తమిళనాడు (8), కేరళ (8), ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో (8), ఒడిశా (3), పశ్చిమ బెంగాల్ (4), కర్నాటక (2), హిమాచల్ ప్రదేశ్ (1), ఉత్తరాఖండ్ (1). కాగా, అస్సాం, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర ఏ సీటునూ నష్టపోవడం లేదా అధికంగా పొందడం జరగదు' అని ఆయన వివరించారు. 'లబ్ధి పొందే రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్ (11), బీహార్ (10), రాజస్థాన్ (6), మధ్య ప్రదేశ్ (4), ఝార?ండ్ (1), హర్యానా (1), గుజరాత్ (1), ఢిల్లీ (1), చండీగఢ్ (1)' అని రమేష్ తెలియజేశారు. ఆయన తన వాదనకు సమర్థనగా ఇద్దరు పండితులు మిగతా 2లో...

## నిరుద్యోగ యువతకు రూ.3 లక్షలు సాయం



హైదరాబాద్,మార్చి11: వీరనారి ఐలమ్మ యూనివర్శిటీని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత భవనాలను రెనోవేషన్ చేస్తున్నామని అన్నారు. మిగతా 2లో...

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



వివరాలు 2లో

### నేను అసెంబ్లీకి వస్తున్నా..

## అంతా సిద్ధం కండి



☛అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం

☛ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం

☛బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో కెసిఆర్ కీలక ఆదేశాలు

/హైదరాబాద్,మార్చి11: బీఆర్ఎస్ అధినే త, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. మిగతా 2లో...

హామీలు అమలు కావని తెలంగాణ సిఎం అంగీకరించారు

లెక్చరర్లకు నేడు నియామకపత్రాలు

గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

గద్దర్ అవార్డులకు నోటిఫికేషన్

ఉత్తమ చిత్రాలకు పురస్కారాలు

వివరాలు లోపలి పేజీలో

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

☛కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు

☛మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి11: రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి – మిగతా 2లో...

## ఆ పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి: పొన్నం




/హైదరాబాద్,మార్చి11:భవిష్యత్‌లో సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి పేరు తీసుకురావడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేదని, ఇప్పుడు నెలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఫీల్డ్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుందని ఆయన అన్నారు. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ మిగతా 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం

/హైదరాబాద్,మార్చి11: బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్



సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేం దుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు రూ.3 లక్షలు సాయం

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రక్షాలనలో భాగంగా యూనివర్శిటీ ప్రధాన ద్వారం సుందరీకరిస్తున్నామని, ప్రధాన ద్వారం సుందరీకరణకు రూ. 520 కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులను నిరుద్యోగ యువతకు కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని వెల్లడించారు. రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభం కానుందని అన్నారు. ఎస్సి,ఎస్టి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు%ొ%స్వయం ఉపాధి కింద రూ.3 లక్షలు తగ్గకుండా ఆర్థిక సాయం అందుతుందని, ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 5 వరకు అప్లికేషన్ ప్రాసెస్ జరిపి, మే 31 లోగా సెలెక్షన్ ప్రాసెస్ పూర్తి చేస్తామని తెలియజేశారు. జూన్ 2 న సెలెక్ట్ అయన వారికి లెటర్స్ ఇస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

/హైదరాబాద్,మార్చి11: ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

## శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎపి, తెలంగాణతో పాటు 10 ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. లావాదేవీల సాఫ్ట్‌వేర్‌ను ఐటీ అధికారులు పరిశీలించారు. శ్రీచైతన్య కాలేజీల ట్యాక్స్ చెల్లింపులపై ఐటీ ఆరా తీస్తోంది. 2020లోనూ శ్రీచైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతంలోనూ రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నవిషయం విదితమే. దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాల యాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లిం చకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూ రు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యా సంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రశీదులు ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు.

## లెక్చరర్లకు నేడు నియామకపత్రాలు

**- రవీంద్రభారతిలో అందించనున్న సిఎం రేవంత్**

/హైదరాబాద్,మార్చి11: జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి మార్చి 12న బుధవారం నియామక పత్రాలు ఇవ్వనున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు 1,292 మంది, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు 240 మందిని ఇటీవల టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. కొత్తగా నియమితులైన లెక్చరర్లకు విద్యా శాఖ విధానాలు, బోధన పద్ధతులపై శిక్షణ ఇచ్చి కాలేజీల్లో పోస్టింగులు ఇవ్వనున్నట్లు విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు.

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి - చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు.

# కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

# హామీలు అమలు కావని తెలంగాణ సిఎం అంగీకరించారు

- కర్ణాటక అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చర్చ



/హైదరాబాద్,మార్చి11:గ్యారెంటీల అమలుకు నిధులు సమకూర్చడం ఎంత సవాలో ముఖ్యమంత్రి అయ్యాకే తెలిసొచ్చిందని మీ పార్టీకి చెందిన నేత, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని కర్ణాటక బిజెపినేత ఆర్.అశోక్ తెలిపారు. కర్ణాటక అసెంబ్లీలో తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా విపక్ష నేత ఆర్. అశోక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రూ. 18 వేల కోట్లు పెన్షన్లు, వేతనాలకు చెల్లిస్తూ, గ్యారెంటీల వ్యయాన్ని మోయటం భారమేనని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి అంగీకరించారని వ్యాఖ్యానించారు.కర్ణాటక ప్రభుత్వం తమ ఐదు గ్యారెంటీల అమలు కోసం సమితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించి వారికి కేబినెట్ హెూదాను కల్పించింది. దీనిపై కర్ణాటక అసెంబ్లీలో బిజెపి విమర్శలు గుప్పించింది. ప్రభుత్వ పథకాల అమలుకు స్థానిక ఎంఎల్ఎలను నియమించకుండా, కాంగ్రెస్ పార్టీ సభ్యుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందని బిజెపి సభ్యుడు కృష్ణప్ప ఆరోపించారు. ఈ నేపథ్యంలో విపక్ష నేత ఆర్. అశోక్ స్పందిస్తూ తెలంగాణ గ్యారెంటీలపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. గ్యారెంటీలపై జాతీయస్థాయిలో చర్చ అవసరమని ఇటీవల ఓ మీడియా కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారని గుర్తు చేశారు. గ్యారెంటీల అమలు కష్టమని రేవంత్ రెడ్డి చెబుతుంటే, రాష్ట్రంలోని (కర్ణాటక) మీ కార్యకర్తల కోసం గ్యారెంటీ అమలు పేరిట అయిదేళ్లలో రూ. 50 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమయ్యారని మండిప డ్డారు. మరో బిజెపి సభ్యుడు సతీశ్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు పార్టీ సభ్యులను నియమించి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి)

కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది. శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తు న్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# ఆ పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)




కంటిన్యూ చేయాలని ఆయన తెలిపారు.రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన ఏఎంవిఐ (అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్) శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు , డిప్యూటీ డైరెక్టర్ నర్మదాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలని, ఫిట్‌నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నామా లేదా అనే విధంగా పని చేయవద్దన్నారు.**నెల రోజుల్లో 'వాహన్' ప్రారంభం: కమిషనర్, సురేంద్ర మోహన్** రవాణా శాఖ కమిషనర్, సురేంద్ర మోహన్ మాట్లాడుతూ ఏఎంవిఐలకు ట్రైనింగ్ లో స్కిల్స్ డెవలప్ మెంట్, క్రమశిక్షణ తదితర వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్ట్‌మెంట్ 65 ఆన్‌లైన్ సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఐసి పోర్టల్ ద్వారా సారథి డేటాను అప్‌లోడ్ చేశామని, 10 రోజుల్లో సికింద్రాబాద్ ఆర్టీఓ కార్యాలయంలో ప్రారంభించుకుంటామని ఆయన తెలిపారు.నెల రోజుల్లో 'వాహన్' కూడా ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో మరణాలు తగ్గించడానికి రవాణా శాఖ

# పునర్విభజనతో ఎపి, తెలంగాణలో 8 లోక్‌సభ సీట్లు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

మిలన్ వైష్ణవ్, జేమీ హింట్సన్ 2001, 2011 జనాభా లెక్కల సేకరణ డేటాను ఉపయోగించి 2019 మార్చిలో చేసిన విశ్లేషణను ఉటంకించారు. 2026లో జనాభా అంచనాను ఉపయోగించినట్లయితే సీట్ల పంపిణీకి ఏమి జరుగుతుందో అది వెల్లడించింది. 'సీట్లను నష్టపోయే రాష్ట్రాలు జాతీయ లక్ష్యమైన కుటుంబ నియంత్రణలో విజయం సాధించడం, మొత్తం సంతానోత్పత్తి రేట్లను తగ్గించడం కారణంగా ఆ ప్రభావానికి గురవుతాయి. అవి అందు కోసం శిక్షకు గురవుతాయి' అని రమేష్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. లోక్‌సభ సీట్ల పునర్విభజన ప్రక్రియపై 'రాజీలేని పోరు' సాగించేందుకు తమిళనాడుతో చేతులు కలపాలని, సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఏసి)లో భాగం కావాలని ఆహ్వానిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్ తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఒడిశా ముఖ్యమంత్రులకు గత శుక్రవారం లేఖ రాశారు. జెఎసి తొలి సమావేశాన్ని ఈ నెల 22న చెన్నైలో నిర్వహించాలని ఆయన ప్రతిపాదించారు. 'ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక' రూపకల్పనకు భాగస్వాములు కావలసిందిగా ఆ నేతలకు స్టాలిన్ విజ్ఞప్తి చేశారు.

# నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..' అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

# ఘనంగా చప్పిడి రాము జన్మదిన వేడుకలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కారంపూడి పట్టణంలో పలు వీధుల్లో కారంపూడి తెలుగుదేశం మండల మాజీ అధ్యక్షులు చప్పిడి రాము జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నేతల ఆధ్వర్యంలో ముందుగా కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో తమ అభిమానులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల జనసేన సమన్వయకర్త బుసా రామాంజనేయులు, కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# ఎస్.ఆర్ యూనివర్శిటీలో వ్యూహ 2025 ప్రారంభం

**వరంగల్, మార్చి 11(న్యూస్ 9):**
ఎస్.ఆర్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ బిజినెస్ వార్షిక మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వ్యూహ 2025 ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎస్. ఆర్ యూనివర్శిటీ చాన్సలర్ మరియు స్థాపకుడు ఏ.వరధా రెడ్డి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.పి.ఎల్ ఇండియా సర్వీసెస్ లీడ్ బిడ్ మేనేజ్‌మెంట్ అధికారి శివ భాస్కర్ విద్యార్థులు మేనేజర్లుగా మాత్రమే కాకుండా ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్‌సెట్ ను అవలంబించాలంటూ సూచించారు. ఎస్.ఆర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ మేనేజ్‌మెంట్ విద్యలో ఏ.ఐ వంటి సాంకేతికతలను సమగ్రపరచాలని సూచించారు. వ్యూహ 2025 కన్వీనర్ డాక్టర్ ఆర్. రమేష్ ఈ ఫెస్ట్ విద్యార్థుల్లో వ్యూహాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించేందుకు వేదికగా నిలుస్తుందని తెలిపారు. బిజినెస్ స్కూల్ డీన్




డాక్టర్ ఎన్. సుమన్ కుమార్ ఎస్ ఆర్ యూనివర్శిటీ తెలంగాణలో టాప్ 100 ప్రైవేట్ యూనివర్శిటీల్లో స్థానం పొందిందని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల ఫెస్ట్‌లో బిజినెస్ వ్యూహాలు, మార్కెటింగ్ ప్రణాళికలు, హెచ్ ఆర్ సవాళ్లు, లాజిస్టిక్స్ బిజినెస్ అనలిటిక్స్ మరియు ఫైనాన్స్ వంటి విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. డాక్టర్ రమేష్ ఈ ఫెస్ట్‌కు మద్దతు తెలిపిన జీబీ కన్సల్టెన్సీ సర్వీసెస్ సహా అన్ని స్పాన్సర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75వేలు, గిరిజనులకు రూ. 1 లక్ష సాయం

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీ ప్రజలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రధానంగా ఇల్లు నిర్మించుకొనే వారికి ఇదొక శుభవార్తగా చెప్పవచ్చు. ఇప్పటికే ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలను పెడుతుండగా, తాజాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు మేలు చేకూరనుంది.మరి ఆ నిర్ణయం ఏమిటి? జరిగే ఆ మేలు ఏమిటో తెలుసుకుందాంప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఏపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇప్పటికే గృహాలు మంజూరయ్యాయి. దీనితో తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకొనేందుకు లబ్ధిదారులు సిద్ధమయ్యారు. ఈ పథకంలో భాగంగా రూ. 2.50 లక్షలను కేంద్రం అందజేస్తుంది. ప్రతి పేద కుటుంబం సొంతింట్లో నివసించాలన్నదే ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశం. అందుకే దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. అయితే ఏపీలో కూటమి ప్రభుత్వం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది.పెరిగిన సిమెంట్, ఇతర ధరలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరింత మంత్రి పార్థసారథి తెలిపారు. ఇళ్లు కట్టుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు అదనపు సాయం చేయడంపై ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75వేలు, గిరిజనులకు రూ. 1 లక్ష సాయం అందనుంది. పిఎంఏవై పథకం (అర్బన్, గ్రామీణ్) బీఎల్సీ %-% 1.0 కింద ఇప్పటికే మంజూరైన ఇళ్లకు ఈ సాయం లభించనుంది. దీనికి తోడు రుణం, ఉచిత ఇసుక, ఇసుక రవాణాపై రూ.15 వేలు అందిస్తామని మంత్రి పార్థసారథి తెలిపారుఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎందరో లబ్ధిదారులకు మేలు చేకూరుతుంది. ఇప్పటికే కేంద్రం ఇస్తున్న నిధులకు తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదనపు సాయం అందించడం లబ్ధిదారులకు ఒక వరమని చెప్పవచ్చు. ప్రధానంగా పేదల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనితో పిఎంఏవై పథకం ద్వారా గృహాలు మంజూరైన లబ్ధిదారులు.. వేగవంతంగా నిర్మాణ పనులు సాగించే అవకాశం ఉంది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ప్రధానంగా ఇసుక రవాణాకు రూ. 15 వేలు అందిస్తామని ప్రకటించడం విశేషం. ఓవైపు అదనపు సాయం ప్రకటించడమే కాక, మరోవైపు మహిళా సంఘ సభ్యులకు జీరో వడ్డీతో రుణాలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై మహిళా స్వయం సహాయక సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద పేద ప్రజల ఇంటి కలను పూర్తికి కేంద్రం ఇస్తున్న సహకారంతో పాటు, రాష్ట్రం అదనపు సాయం అందించడం విశేషం. మరి లబ్ధిదారులూ.. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మీకోసమే.. మరచిపోవద్దు.. త్వరగా ఇల్లు నిర్మించుకోండి.. ప్రభుత్వం అందించే సాయాన్ని అందుకోండి.

# ఇక జిల్లాకో ప్రత్యేక అధికారి సరికొత్త పాలనా వ్యవస్థకు సిఎం చంద్రబాబు శ్రీకారం.

**ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ, అమలు బాధ్యతలు**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల్ని సమర్థంగా అమలు చేసేందుకు, పరిపాలనను బలోపేతం చేసేందుకు, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సమస్యల సత్వర పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని జిల్లాలకు ఇన్చార్జులుగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారులను జోనల్ ఇన్చార్జులుగా నియమించింది. జిల్లా ఇన్చార్జులుగా నియమించిన అధికారుల బాధ్యతలు ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో పాల్గొని జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులకు సహాయకారిగా ఉండాలి.15 రోజులకోసారి జిల్లా అధికారులతో సమీక్ష సమా వేశాలు నిర్వహించాలి. గ్రామాల్లో పర్యటించాలి. నెలకు కనీసం రెండుసార్లు గ్రామాల్లో రాత్రి బస చేయాలి.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలి. తగు చర్యలు చేపట్టాలి.నెలవారీ పురోగతి నివేదికను జోనల్ ఇన్చార్జి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించాలి.జోనల్ ఇన్చార్జుల బాధ్యతలు ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించాలి. నెలవారీ సమీక్షలు నిర్వహించాలి. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల్లో పాల్గొనాలి. (ఉదా: ప్రతి నెల 1న పింఛన్ల పంపిణీ. ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర) నెలకోసారి గ్రామాలను సందర్శించి అక్కడ రాత్రి బస చేయాలి. పారిశ్రామికవేత్తలు, రైతులు, లబ్ధిదారులు, ప్రజాప్రతి నిధులు, పన్ను చెల్లింపుదారులతో చర్చలు నిర్వహించాలి.జిల్లా కలెక్టర్లు, కీలక అధికారులకు పరిపాలనా సంబంధిత శిక్షణ అందించాలి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిని సమీక్షించాలి. ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అవాంతరాలన ంప్రభుత్వ ప్రాధాన్య కార్యక్ర మాలకు వ్యూహాత్మక గుర్తించి, జాప్యానికి కారణాలను విశ్లేషించాల్ది ముఖ్యమైన ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, వ్యయాన్ని సమీక్షించాలి.జిల్లా పురోగతి, సమస్యలు, సిఫారసులను ముఖ్య కార్యదర్శికి నివేదించాలి.

# రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే ఊరుకోం తాటతీస్తా సీఎం చంద్రబాబు

**అటువంటి వాళ్లు రాష్ట్రం విడిచి పోవల్సిందే**
**అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరికం**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**రాష్ట్రంలో రౌడీయిజానికి తావు లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.అలా చేయాలనుకున్న వారు రాష్ట్రం నుంచి పారిపోవలసిందేనన్నారు. అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం ఈ రోజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయాలపై దాడులు ఎప్పుడూ దాడులు జరగలేదన్నారు. కానీ కేవలం వైసీపీ ప్రభుత్వంలో జరిగాయని చెప్పారు. శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తే మాత్రం ఉపేక్షింబోమని హెచ్చరించారు. గంజాయిపై ఉక్కుపాదాన్ని మోపేందుకు ఈగల్?వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం చేస్తున్నాం. ఆపేదే లేదన్నారు. సరిహద్దుల నుంచి రాకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. గడచిన ఐదేళ్లలో గంజాయి, డ్రగ్స్?పై ఎప్పుడైనా చర్చించారా అని ప్రశ్నించారు. తన జీవితంలో రాజకీయ కక్షలు ఉండవన్నారు. గత ఐదేళ్లలో అసెంబ్లీలో బూతులు మాత్రమే విన్నామన్నారు. సోషల్?మీడియాలో కూడా రెచ్చిపోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అసెంబ్లీలో బూతులు లేవన్నారు. కేవలం సమస్యలపై చర్చిస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసి తప్పించుక ోవాలని చూస్తో వదిలిపెట్టం అన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం అనవాళ్లు ఉండడానికి వీల్లేదన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసును గుండెపోటుగా చిత్రీకరించేందుకు ప్రయత్ని ంచారని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా చెబుతున్నా. రౌడీయిజం చేసి తప్పించుక ుంటామంటే వదిలిపెట్టం అన్నారు. భూ విఎ ాదాలు పరిష్కరించేందుకు లాండ్ ?గార్బిం గ్?చట్టాన్ని తీసుకువచ్చామ న్నారు. ఎవరైన భూ కబ్జాలు చేస్తే తప్పించుకోలేదని తెలిపారు. హత్యారాజకీయల మరక అంటక ుండా 40 ఏళ్లు రాజకీయాలు చేశానని అనా న్నరు. ఎవరైనా హత్యా రాజకీయాలు చేసినా వారిపై ప్రజల్లో పోరాడామని తెలిపారు. మీ నియోజకవర్గాల్లో లాం అండ్? ఆర్డర్?(లా అండ్ ఆర్డర్ ) కంట్రోల్? చేయడం మీ బాధ్యత అని ఎమ్మెల్యేలకు సూచించారు. సాంకేతిక ఉపయోగించుకుని నేరాలను అదుపు చేస్తామన్నారు. పోలీసు యంత్రాగాన్ని అప్ర మత్తం సీఎం తెలిపారు. సైబర్?సెక్యూరిటీ కూడాచాలాముఖ్యమన్నారు. 26 సైబర్? స్టేషన్లను తీసుకువస్తున్నామని తెలిపారు.

# గత వైసీపీ ప్రభుత్వం చేసిన భారీ భూ కుంభకోణాన్ని లోక్ సభలో ఎండగట్టిన టీడీపీపి నేత లావు శ్రీకృష్ణదేవరాయలు

**ఈరోజు జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో..**
**జీరో అవర్ లో జగన్ ప్రభుత్వ హయాంలో**
**జరిగిన భూ కుంభకోణాలపై గళం విప్పారు.**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున భూకబ్జాలు, ప్రజా వనరుల దుర్వినియోగం జరిగింది. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్ గా మార్చారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లింది. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూహక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలి. జగన్ ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. ఏపీ ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైట్లింగ్ యాక్ట్ కు కేంద్రం అనుమతి తెలపాలి. మాజీ సీఎం జగన్ బొమ్మను సరిహద్దు రాళ్లపై ముద్రించి రూ.700 కోట్లను వృథా చేశారు. అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. నకిలీ పత్రాలతో విశాఖ, తిరుపతి, చిత్తూరులో రూ.4,939 కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారు.ఏపీ ల్యాండ్ టైటింగ్ యాక్ట్ 2022 లో మార్పులు చేసి.. అధికారాన్ని వైసీపీ విధేయులకు కట్టబెట్టింది.తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని శ్రీ కృష్ణ దేవరాయలు డిమాండ్ చేశారు. పారదర్శకత, న్యాయం కోసం సవరించిన ల్యాండ్ రీసర్వే, టిట్లింగ్ ఫ్రేమ్ వర్క్ కు కేంద్రం ఆమోదం తెలపాలి. కఠినమైన కేంద్ర పర్యవేక్షణతో అవినీతి రహిత, సాంకేతిక ఆధారిత రీసర్వేకు తాజాగా నిధుల కేటాయింపు చేయటంతో పాటు, గత ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపితే జవాబుదారీతనం ఏర్పడుతుంది. సుపరిపాలన, ప్రజల హక్కుల పునరుద్ధరణకు టీడీపీ కట్టుబడి ఉందని, గతంలో జరిగిన అన్యాయాలను సరిదిద్దేందుకు కేంద్రం సహకరించాలని లావు శ్రీకృష్ణ దేవరాయలు గారు కోరారు.

# ఆంజనేయస్వామి నీ దర్శించుకున్న డాక్టర్ గజ్జల



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
నకరికల్లు మండలం రూపెనగుంట గ్రామంలో ఆంజనేయ స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ప్రభ సభలో గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిగా 26 సంవత్సరాల ప్రస్తానం

**చిన్నకోడెపాక మార్చి 11** నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా రేగొండ మండలం చిన్నకోడేపాక బిడ్డ, నేటి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం, చిన్నకోడెపాక గ్రామం, కమ్యూనిస్టు నాయకుడు కూనూరు సత్యనారాయణ సుశీల దంపత్తుల తొలి సంతానం. ప్రాథమిక విద్య అంతా చిన్నకోడెపాక లోనే. 1987లో శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాటశాల నుండి 10వ తరగతి, ప్రభుత్వ హాస్టల్ చదువులు.1998 లో అఖిల భారతి న్యాయ కళాశాల నుండి న్యాయ శాస్త్రంలో పట్టా. కేవలం ఆర్థిక దుస్థితి కారణంగా 6 నెలల పాటు న్యాయవాదిగా నమోదు చేసుకోలేని దుస్థతి. తనకు జన్మ ఇచ్చిన తల్లి సుశీలమ్మ వడ్డీకి తెచ్చి ఇచ్చిన డబ్బులతో న్యాయవాదిగా ముందుకు, తేది:11-03-1999 రోజున నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారాం. సివిల్, క్రిమినల్, ఆక్సిడెంట్, ఫ్యామిలీ కేసులు వేల సంఖ్య లో చేసిన అనుభవం. ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయ స్థానంలో సీనియర్ న్యాయవాది శ్రీ మార్క రామస్వామి వద్ద జూనియర్ న్యాయవాదిగా శిక్షణ. తదనంతరం క్రిమినల్ కేసులలో పేరు గాంచిన వి.సురేశ్ న్యాయవాది దగ్గర శిష్యరికం.అలాగే సివిల్ కేసులలో పేరు గాంచిన కె,వి.కె, గుప్తా న్యాయవాది దగ్గర శిష్యరికం, మొదటి సంవత్సరంలోనే మర్డర్ కేసులో బెయిల్ పిటిషన్ లో వాదనలు వినిపించిన దైర్యం, ఎదుటి వారికి లొంగని మనస్తత్వం అలాగే మొక్క వోని దైర్యం ఆయన స్వంతం. పరకాల బార్ అసోషియేషన్ లో ప్రధాన కార్యదర్శిగా!, ఉపాధ్యక్షుడుగా!, మరియు అధ్యక్షుడుగా సేవలు అందించిన ఘనత, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోషియేషన్ అధ్యక్షుడుగా పదవిలో కొనసాగుతూ విశిష్టమైన మార్పులకు శ్రీకారం, తన తోటి న్యాయవాదులకు చేయూత కొరకు సీనియార్ న్యాయవాదులచే శిక్షణా తరగతుల నిర్వహణ, ప్రలోభాలకు లోగేందే లేదు, అలాగే ఎంతటి వారైన తగ్గేదే లేదు, తప్పుడు కేసులు వేయమంటే ససేమిరా ఒప్పుకునేదే లేదు, డిగ్రీ వరకు తెలుగు మాధ్యమం లోనే విద్యాభ్యాసం అయినప్పటికీ ఆగ్ల భాషపై పట్టు ఆయన స్వంతం, అనేక మంది దంపతులకు కౌన్సిలింగ్ చేసి కలిపిన ఘనత, న్యాయవిజ్ఞాన సదస్సులలో అనేక న్యాయ శాస్త్ర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించిన అనుభవం, న్యాయవాదుల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో తన గళం వినిపించిన న్యాయకత్వం, గ్రూప్ రాజకీయాలకు విరుద్ధంగా అలాగే న్యావాదుల ఐక్యత కొరకు నిరంతర కృషి అందుకే అతనికి శత్రువులు లేరు ఉండరు, ముక్కుసూటిగా మాట్లాడే తత్వం మరియు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించే స్వభావం, బాల్యం నుండే కమ్యూనిజానికి ఆకర్షితుడై నేటికి యం.సి.పి.ఐ.(యు) పార్టి హనుమకొండ జిల్లా కమిటి సభ్యునిగా పదవి నిర్వహణ, అనేక మంది జూనియర్ న్యాయవాదులను శిష్యునిగా అంగికరించి వారికి శిక్షణ ఇచ్చి మంచి న్యాయవాదులుగా తీర్చిదిద్దిన ఘనత, అనేక మందికి అవగాహన కల్పించి న్యాయ శాస్త్రం చదవమని ప్రోత్సాహం కల్పించిన ప్రేమాస్పదుడు , నిరంతరం న్యాయశాస్త్రం పట్ల తన గురువుల వద్ద శిక్షణ పొందుతూ నిత్యం పుస్తక పఠనం చేస్తూ నిరంతరం అప్ డేట్ అయ్యే విద్యార్థి, కంపూటర్ పై ఇంటర్ నెట్ పై నిరంతరం నిపుణుల సహాయం పొందుతూ ఆన్ లైన్ లో సైతం న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ ఆధునిక యుగంతో పోటి పడుతున్న న్యాయవాది, పరాయి దేశంలో న్యాయ వ్యవస్థ తీరుతెన్నులు పరిశీలించడం కొరకు అమెరికా దేశ పర్యటన చేసి వాషింగ్ టన్ న్యాయస్థానంలో పరిశోధన చేసిన ఘనత, 105 వ అంతర్జాతీయ లయన్స్ కల్బ్ కన్వెన్షన్ సందర్భంగా అమెరికాలోని బోస్టన్ నగరం లో జరిగిన సదస్సులలో మన భరత దేశం తరపున ప్రతినిధిగా పాల్గొన్న గర్వం, క్షమాగుణము చాలా గొప్పదని మానవతా విలువలను పెంచుతుందని, సగటున మనిషి యొక్క జీవిత ప్రమాణ కాలము 75 సంవత్సరాలు అందలో ఐదు సంవత్సరాలు బాల్యంలోనే గడుపుతామని మరో 20 సంవత్సరాలు విద్య కోసం ఇంకో ఐదు సంవత్సరాలు అనారోగ్యం కారణంగా లేదా పంక్షన్ల కారణంగా గడుపుతామని పేర్కొన్నారు. మిగిలిన 45 సంవత్సరాలలో 15 సంవత్సరాలు నిద్రలోనే గడుపుతామని ఇక మిగిలిన 30 సంవత్సాలు కూడా కోర్టు చుట్టూ తిరుగుతూ వృధా చేసుకోకూడదని సూచించారు. కక్షిదారులు వారి యొక్క అహంకారాన్ని వదిలి క్షమించమని ఇతరులను కోరడం ద్వారా కేసు పెట్టిన వారు రాజీ పడతారని తెలిపారు. క్షమా గుణము చాలా గొప్పదని మానవతా విలువలను పెంచుతుందన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటా కాంగ్రెస్ సోషల్ మీడియాకు ఆర్ఎస్పీ వార్నింగ్



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నా రాజకీయ భవిష్యత్‌పై గత రెండు రోజులుగా కాంగ్రెస్ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ చిల్లర వేషాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆర్ఎస్పీ హెచ్చరించారు.నేను రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానో, ఏ వర్గాల భవిష్యత్ కోసం పనిచేయాల్లో నాకు క్లారిటీ ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మీ లాగా పదవులకోసం ఢిల్లీకి మూటలు మోసే సంస్కృతి నాకు లేదు. అన్ని పైసలు కూడా నా దగ్గర లేవు. తెలంగాణలో తరతరాలుగా అణచివేతకు గురైన వర్గాల విముక్తికి కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ సరైన వేదిక అని బలంగా నమ్మి ముందుకు వెళ్తున్నానని పేర్కొన్నారు. రేపు బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రోత్సా హంతో తెలంగాణ 2.0ను ఎలా సృష్టించాలన్న పనిలో బిజీగా ఉన్నానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాల్లో కొత్తకోట యువకుడు మండ్ల పవన్ కుమార్ హవా



**హైదరాబాద్ :** ప్రభుత్వం సోమవారం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో కొత్తకోట యువకుడు సత్తా చాటాడు. కొత్తకోట పట్టణానికి చెందిన మండ్ల పుష్పలత-మండ్ల వెంకటస్వామి కుమారుడు మండ్ల పవన్ కుమార్ 510 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రూప్ 1 ఉద్యోగం సాధించనున్నాడు.మండ్ల వెంకట స్వామి స్వస్థలం కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామం. వెంకటస్వామి కొత్తకోట పట్టణంలోనే హెడ్ కానిస్టేబుల్‌గా, రైటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. నిపుణుల అంచనా ప్రకారం పవన్ కుమార్ సాధించిన మార్కులకు అడిషనల్ కలెక్టర్‌గా కానీ.. డీఎస్పీగా కానీ ఉద్యోగంలో చేరవచ్చునని అంచనా వేస్తున్నారు. వెంకటస్వామికి పలువురు మిత్రులు అభినందనలు తెలిపి త్వరలోనే నీ కుమారుడికి సెల్యూట్ కొట్టే సమయం ఆసన్నమైనదని సరదాగా ఆటపట్టిస్తున్నారు.

## బెల్టు షాపులు బంద్ చేయాలని రాఘవాపురం గ్రామస్తుల తీర్మానం



**బీబీనగర్, :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామంలో బెల్టు షాపులు మూసివేయాలని గ్రామస్తులు తీర్మానించారు. గ్రామానికి చెందిన నాయకులు మంగళవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో సమావేశమై అందరి సమక్షంలో ఈ తీర్మానం చేశారు. బెల్ట్ షాపుల నుండి మద్యం అమ్మితే అమ్మిన వారికి రూ.25 వేల జరిమానా విధించనున్నట్లు చెప్పారు. మద్యం అమ్మడం చూసి పట్టుకున్నా, సమాచారం ఇచ్చినా వారికి రూ.5 వేలు బహుమతిగా అందిస్తామన్నారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండడంతో స్థానిక యువకులు మద్యానికి బానిసల వుతున్నట్లు తెలిపారు. పలువురు రోగాలు, ప్రమాదాల భారిన పడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అందరి ఆకాంక్ష మేరకు బెల్ట్ షాపుల మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు పేరొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొటోళ్ల శ్యామ్ గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, బుయ్య కిశోర్ గౌడ్, జక్కి నగేశ్ పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌లో జాఫర్ రైలు హైజాక్ చేసిన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ బంధీలుగా 400 మంది



**పాకిస్తాన్:** బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాద ఉగ్రవాదులు దాదాపు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్యాసింజర్ రైలును హైజాక్ చేశారు. పాక్ నైరుతి బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా నుంచి నుంచి ఖైబర్ పంఖ్తుఖ్వాలోని పెషావర్‌కు వెళ్తున్న రైలుపై కాల్పులు జరిపి.. రైలును ఉగ్రవాదులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో పాటు పలువురు భద్రతా సంస్థలకు చెందిన వారిని బంధీలుగా తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఇందులో పాకిస్తాన్ సైనికులు, పోలీసులు, యాంటీ-టెర్రరిజం, ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్‌కి చెందిన సిబ్బంది ఉన్నారు. ఆరుగురు సైనిక సిబ్బందిని హతమార్చినట్లు తెలుస్తున్నది.వీరంతా సెలవులపై పంజాబ్‌కు ప్రయాణిస్తున్న సమయంలో వారిని బంధీలుగా చేసుకుంటున్నట్లు నివేదిక పేర్కొంది. ఈ ఘటన నేపథ్యంలో బలూచిస్తాన్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది. రైల్వేలు కూడా సహాయక చర్యలను ప్రారంభించాయని షాహిద్ రిండ్ పేర్కొన్నారు. ఇందు కోసం బలూచ్ నేషనల్ ఆర్మీ అనే ఏకీకృత సంస్థను ప్రకటించిన కొద్దిరోజులకే.. రైలు హైజాక్ ఘటన చోటు చేసుకుంది.

# చెడు అలవాట్లకు బానిస కావొద్దు మహిళల భద్రతకు అండగా ఉంటాం



**రాయపోల్, :** మహిళల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాయపోల్ ఎస్సై రఘుపతి అన్నారు. ర్యాగింగ్ విజిటింగ్, డ్రగ్స్, ముత్తు పదార్థాలకు విద్యార్థిని విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతీ ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు.కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారుబాధితులకు అండగా చట్టాలు ..ర్యాగింగ్ విజిటింగ్, డ్రగ్స్, ముత్తు పదార్థాలకు విద్యార్థిని విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు రాయపోల్ ఎస్సై రఘుపతి.చట్టాలు బాధితులకు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు ఎవరితోనైనా ఎవరైనా హేళనగా మాట్లాడినా మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు.. లేని పక్షంలో డయల్100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుగంధాలత, మరియు ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 56వేల ఉద్యోగాలు ఇచ్చినా.. గ్రాడ్యుయేట్లు ఎందుకు ఓటు వేయలేదో కాంగ్రెస్ నేత ఆవేదన



**కంఠేశ్వర్, :** ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవడం నిరాశ కలిగించిందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నుడా చైర్మన్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులు, ఉపాధ్యాయులను సీఎం అన్ని విధాలుగా అభివృద్ధి చేసినప్పటికీ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించడం నిరాశకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక 56 వేల ఉద్యోగాలు ఇచ్చినా పట్టభద్రులు ఎందుకు ఓటు వేయలేరో అని అనుమానం వ్యక్తం చేశారు.ప్రమోషన్లు, బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాళ్ల సమస్యలను తీర్చిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. అయినప్పటికీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయకపోవడం నిరాశ పరిచిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపై జిల్లా కాంగ్రెస్ నాయకులందరూ కలిసి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు .ఇంకా ఎక్కువగా కష్టపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు వైపు ముందడుగు వేస్తామని తెలిపారు పసుపు నిజామాబాద్‌లో పండిస్తే.. బోర్డు ఢిల్లీలో ఎందుకు?పసుపు ధర ఒక్కసారిగా పడిపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. పసుపు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. పసుపు కొనుగోళ్లకు ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్‌కు తెలిపినట్లు చెప్పారు. రైతులను ఆదుకుంటామని అన్నారు. పసుపు బోర్డు తీసుకొచ్చానని ఎంపీ ధర్మపురి అర్వింద్ గొప్పలు చెప్పుకుంటున్నారని.. నిజామాబాద్‌లో పసుపు పండిస్తే, బోర్డును ఢిల్లీలో పెట్టడం ఏంటని ప్రశ్నించారు. నిజామాబాద్‌లోనే పసుపు బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.జిల్లాకు చెందిన వారే పసుపు బోర్డు చైర్మన్‌గా ఉన్నప్పటికీ రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. పసుపు రైతులకు అన్యాయం జరుగుతుంటే అర్వింద్ ఎక్కడ మొహం పెట్టుకుంటాడో చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ఏడాది పసుపు ధర పెరిగితే.. అది కేంద్ర ప్రభుత్వం పసుపు ఎగుమతులు చేయడం ద్వారానే పెరిగిందని చెప్పిన అర్వింద్.. ఇప్పుడు పసుపు ధర తగ్గిన క్రమంలో ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. పసుపు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.

# చదువే సరైన ఆయుధం.. దివ్యాంగ విద్యార్థుల ప్రగతి విద్య ద్వారానే సాధ్యం : అదనపు కలెక్టర్ పి అమరేందర్





**నాగర్ కర్నూల్, :** దివ్యాంగ విద్యార్థుల ప్రగతి విద్యా ద్వారానే సాధ్యపడుతుందని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్ర ఆవరణలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్, అలింకో సంస్థ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ దివ్యాంగులకు ఇవాళ ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు.జిల్లాలో 0-18 ఏళ్లలోపు వివిధ లోపాలతో బాధపడుతున్న వారిని గత సంవత్సరం ఆగస్టు నెలలో పరీక్షలు నిర్వహించి 102 మంది దివ్యాగులకు 12 లక్షల రూపాయల వ్యయంతో 233 పరికరాలు పంపిణీ చేశారు. వీటిలో 78 వినికిడి పరికరాలు, 22 చక్రాల కుర్చీలు, 36 సీపీ కుర్చీలు, 16 రొలేటర్స్ 20 చంక కుర్చీలు, 5 బ్రెయిలీ కిట్స్, 2 సుకన్య కేన్ కిట్స్, 93 ఎంఎస్ఐ ఈడీ కిట్స్, 9 పుట్ ఆర్థోన్లు పంపిణీ చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ.. దివ్యాంగ చిన్నారులు జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే కేవలం విద్య ఒక్కటే మార్గ నిర్దేశకం అవుతుందన్నారు. దివ్యాంగులకు మంచి విద్యను అందిస్తే వారి భవిష్యత్ స్వర్గధామంగా మారుతుందని, ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంధులైన దివ్యాంగులను ఇటీవల న్యాయమూర్తులుగా ఎంపిక చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్లు ఆయా ప్రభుత్వాలు కల్పించారన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని దివ్యాంగులైన విద్యార్థులను ఉన్నత స్థాయిలో రాణించేందుకు తల్లిదండ్రులతోపాటు ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపునకు సమగ్ర శిక్ష అభియాన్ అందించిన ఉచిత ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.చదువే సరైన ఆయుధం..దివ్యాంగ విద్యార్థులు ఉన్నత స్థానంలోకి రావడానికి కేవలం చదువుకుంటే సరైన ఆయుధమన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. వారు అనుకుంటే ఏదైనా సాధిస్తారని చెప్పారు.దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడు ఉంటుందని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కరిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాల పరిధిలో 3180 మంది వివిధ రకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగ చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వారందరికీ విద్యతోపాటు అవసరమైన వైద్య సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులతో విద్య అందించడంతోపాటు, ప్రతి శనివారం దివ్యాంగ విద్యార్థుల ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ గారి ఆమోదంతో 12 లక్షల రూపాయల వ్యయంతో 102 మంది దివ్యాంగ చిన్నారులకు 233 వివిధ రకాల ఉపకరణాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్యను డిఈఓ సందర్భంగా అభినందించారు. అంతకుముందు కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు చేపట్టిన కార్యక్రమాల వివరాలను అందించే పరికరాలు, నిర్వహించే సేవలను ఆయన వివరించార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ను డిఇఓ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, సఖి కోఆర్డినేటర్ సునీత, ప్రత్యేక అవసరాలు ఉపాధ్యాయులు ప్రకాష్, రాఘవేందర్, శ్యామ్, శ్రీలత, రేనమ్మ, వసంత విజయలక్ష్మి, విజయ, జయప్రకాష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేశాం: రష్యా రక్షణ శాఖ



**మాస్కో:** ఉక్రెయిన్ ఆకస్మిక దాడి చేసింది. సోమవారం రాత్రి 337 డ్రోన్ల తో ఉక్రెయిన్ అటాక్ చేసినట్లు రష్యా వైమానిక దళం ఆరోపించింది. అయితే ఆ డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా రక్షణశాఖ పేర్కొన్నది. ఈ దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పింది. మాస్కోను టార్గెట్ చేస్తూ ఉక్రెయిన్ భూభాగం నుంచి దాడి జరిగినట్లు రష్యా మిలిటరీ వెల్లడించింది. కుర్స్క్ ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో డ్రోన్లను ఇంటర్‌సెప్ట్ చేసినట్లు తెలిపారు. అక్కడ సుమారు 126 డ్రోన్లను కూల్చివేశారు. ఇక మాస్కో ప్రాంతంలో అదనంగా 91 యూఏవీలను అడ్డుకున్నట్లు చెప్పారు.సోమవారం రాత్రి జరిగిన దాడికి సంబంధించి మాస్కో మేయర్ సెర్గీ సోబియానిన్ నైటంతా అప్‌డేట్స్ ఇచ్చారు. కేవలం మాస్కో సిటీ సమీపంలో 74 డ్రోన్లను కూల్చివేసినట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ చేపట్టిన అతి పెద్ద డ్రోన్ దాడి ఇదే అని మాస్కో మేయర్ తెలిపారు. కమికేజ్ డ్రోన్లను ఉక్రెయిన్ వాడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ డ్రోన్లు రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లగలవని ఇటీవల ఉక్రెయిన్ పేర్కొన్న విషయం తెలిసిందే. సోమవారం డొమోడీడోవ్ ప్రాంతంలోని పార్కింగ్ పై జరిగిన దాడిలో 20 వాహనాలు డ్యామేజ్ అయ్యాయి.ఉక్రెయిన్ ప్రభుత్వం ఉగ్ర చర్యలకు పాల్పడుతున్నట్లు రష్యా ఆరోపించింది. యుద్ధంలో నష్టపోవడం వల్లే ఉక్రెయిన్ ఇలాంటి దాడులు చేస్తోందని పేర్కొన్నది. తాజా దాడిని ఉగ్రవాదంగానే భావిస్తున్నట్లు రష్యా ఇన్వెస్టిగేటివ్ కమిటీ తెలిపింది.

## పాఠశాలపై బాంబులతో దాడి షాకింగ్



**బీహార్ :** రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ ప్రైవేటు పాఠశాలపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు, బాంబులతో దాడి చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.హాజీపూర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. పాఠశాల వద్దకు వచ్చిన కొందరు వ్యక్తులు స్కూల్‌పై రాళ్లు రువ్వారు. అదే విధంగా పొగ బాంబులు విసిరారు. అ యితే, ఈ ఘటనలో ఎవరూ గాయ పడలేదని తెలి సింది. ఈ ఘటనపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి నపోలీసులుదర్యాప్తుచేపట్టినట్లు వెల్లడించారు.

# చనిపోయిన కుక్క జన్యువులతో క్లోనింగ్ 19 లక్షలు ఖర్చు పెట్టిన చైనీస్ మహిళ



**బీజింగ్:** చైనాకు చెందిన జూ అనే మహిళ.. తన చనిపోయిన కుక్క క్లోనింగ్ కోసం సుమారు 19 లక్షలు ఖర్చు చేసింది. చైనీస్ కరెన్సీలో ఆ మొత్తం లక్షా 60 వేల యువాన్లు. చైనా మీడియాలో వచ్చిన కథనం ప్రకారం.. హాంగ్‌జూకు చెందిన జూ అనే మహిళ 2011లో డాబర్‌మాన్ కుక్కను ఖరీదు చేసింది. దానికి జోకర్ అని పేరు పెట్టుకున్నది. జూ, జోకర్ మధ్య బంధం పెరిగింది. తొమ్మిదేళ్ల తర్వాత జోకర్‌కు మెడలో ట్యూమర్ కావడంతో సర్జరీ చేయించింది.కానీ ఏడాది తర్వాత ఆ శునకానికి కొత్త సమస్యలు వచ్చేశాయి. దగ్గు, తుమ్ములతో పాటు గుండె సంబంధిత వ్యాధులు డెవలప్ అయ్యాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. 2022 నవంబర్‌లో జోకర్ కుక్క చనిపోయింది. దీంతో జూ గుండెపగిలింది. స్టడీస్ నుంచి కెరీర్ వరకు తనతో తోడున్న ఆ జోకర్‌ను మళ్లీ తన జీవితంలోకి తీసుకురావాలనుకున్న ఆ మహిళ క్లోనింగ్ కోసం వెళ్లింది.క్లోనింగ్ ద్వారా శునకాలకు జీవం పోసే ఓ కేంద్రానికి ఆమె వెళ్లింది. వాళ్లు అడిగిన డబ్బులు ఇవ్వడంతో క్లోనింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. దానికి జోకర్ అని పేరు పెట్టుకున్నది. జూ, జోకర్ మధ్య బంధం పెరిగిందిజోకర్ కుక్కకు చెందిన ఉదర చర్మం నుంచి చిన్న పీస్‌ను తీశారు. ఇంకా ఆ కుక్క చెవుల నుంచి కూడా కొంత భాగాన్ని తీసి క్లోనింగ్ చేశారు. జోకర్ కుక్క నుంచి తీసిన జన్యువులతో ఏడాది కాలంలోనే మరో శునకాన్ని పుట్టించారు.కొత్తగా పుట్టిన కుక్క పిల్లకు లిటిల్ జోకర్ అని పేరు పెట్టిందామె. రెండింటికీ ముక్కు దగ్గర ఒకే రకమైన నల్ల స్పాట్ ఉన్నట్లు చెప్పింది. వాటి ప్రవర్తన కూడా ఒకేరకంగా ఉన్నట్లు తెలిపింది. చైనాలో జంతువుల క్లోనింగ్ చట్టపరమైంది. కానీ ఎథికల్ గైడ్‌లైన్స్ పాటించాల్సి ఉంటుంది. క్లోనింగ్ కంపెనీలకు కూడా అర్హత ముఖ్యమే

## బొలెరో వాహనం బోల్తా పలువురు కూలీలకు గాయాలు




**మహబూబ్ నగర్ :** అయిజ రూరల్ మండలంలోని కిష్టాపురం గ్రామ సమీపంలో కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన సంఘటన ఇవాళ చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం వెంటనే చికిత్స నిమిత్తం 108 లో గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు .గాయాలైన వారిలో ఇద్దరి మహిళల పరిస్థితి విషమంగా ఉంది. రాజోలి మండలం చిన్న దన్వాడ గ్రామానికి చెందిన 40 మంది కూలీలు బొలెరా వాహనంలో ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో కూలీ పనులు ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. కిష్టాపురం గ్రామ సమీపంలో ఈ ఘటన జరిగింది.

# మాస్కోపై డజన్ల సంఖ్యలో డ్రోన్లతో దాడి. 69 యూఏవీలను కూల్చివేసిన రష్యా



**మాస్కో:** రష్యాపై డ్రోన్ల తో విరుచుకుపడింది ఉక్రెయిన్. రాజధాని మాస్కోపై తాజాగా అటాక్ జరిగింది. ఆ దాడిలో బహుళ అంతస్థు భవనం ధ్వంసమైంది. మాస్కో శివారు ప్రాంతంలో ఓ వ్యక్తి మృతిచెందినట్లు మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు. మాస్కో ప్రాంతంలో సుమారు 69 యూఏవీలను కూల్చివేసినట్లు రష్యా వైమానిక శాఖ తెలిపింది. చాలా వరకు డ్రోన్లను.. మాస్కో బయటే కూల్చినట్లు తెలిపారు. నగరంలో ఒకే ఒక్క బిల్డింగ్ దెబ్బతిన్నట్లు చెప్పారు. డోమోడిడోవ్, విద్నోయి, రామెన్స్కోయి శివారు ప్రాంతాల్లో మూడు బిల్డింగ్‌లు డ్యామేజ్ అయ్యాయిగత ఏడాది నవంబర్‌లో రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ అటాక్ చేసింది. ఆ సమయంలో 32 యూఏవీలను వివిధ ప్రాంతాల్లో నేలమట్టం చేశారు. మాస్కోను టార్గెట్ చేస్తూ ఇవాళ ఉక్రెయిన్ సుమారు 91 డ్రోన్లను లాంచ్ చేసినట్లు చెప్పింది. తాజా అటాక్‌తో ఎయిర్ పోర్టులను మూసివేశారు.మాస్కో ప్రాంతంలో సుమారు 69 యూఏవీలను కూల్చివేసినట్లు రష్యా తెలిపింది. డజన్ల సంఖ్యలో ఫ్లయిట్లను దారిమళ్లించారు. రష్యాపై ప్రయోగించిన 337 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చినట్లు రక్షణ మంత్రిత్వ శాక తెలిపింది. వీటిల్లో 91 డ్రోన్లను మాస్కోపైకి ప్రయోగించారు. కుర్స్క్ ప్రాంతంపై 126 డ్రోన్లను విడిచారు.బెల్గోరోడ్, కుర్స్క్, ఖేర్సన్, బ్రియాన్స్క్ లాంటి రష్యా ప్రాంతాలపై భీకర స్థాయిలో ఉక్రెయిన్ ఫైరింగ్ జరిపింది. కుర్స్క్ లో ఉన్న షాపింగ్ సెంటర్‌పై సోమవారం జరిగిన ఫైరింగ్‌లో నలుగురు మృతిచెందారు.

## గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటిన పురుష అభ్యర్థులు 32వ ర్యాంకులో మహిళా అభ్యర్థి




**హైదరాబాద్ :** గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. జనరల్ ర్యాంకుతో పాటు ఫైనల్ కీని విడుదల చేసినట్లు టీజీపీఎస్సీ తెలిపింది. ఇక ఈ ఫలితాల్లో పురుష అభ్యర్థులు సత్తా చాటారు. టాప్ టెన్ ర్యాంకులతో పాటు 31వ ర్యాంకు వరకు పురుష అభ్యర్థులే ఉన్నారు. లక్కిరెడ్డి వినిషా రెడ్డికి 32వ ర్యాంకు వరించింది. వినిషారెడ్డికి 408 మార్కులు వచ్చాయి. టాప్ టెన్ అభ్యర్థుల్లో ఐదుగురు ఓసీలు కాగా, మిగతా ఐదుగురు బీసీ అభ్య ర్థులు ఉన్నారు. టాప్ 50లో ఇద్దరు ఎస్టీ అభ్యర్థులు ఉన్నారు.టాప్ టెన్ అభ్యర్థుల జాబితా ఇదే..

# సూర్యాపేట కలెక్టర్ పనితీరు బేష్

## : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**సూర్యాపేట, :** రాష్ట్రంలో ఏ కలెక్టర్ చేయని విధంగా ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పనితీరు రాష్ట్రంలోనే నంబర్ వన్ అని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ల్యాండ్ సర్వీస్, అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్షించారు.రాష్ట్రంలో ఏ జిల్లా కూడా ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను శాఖల వారిగా కమిషన్ చైర్మన్ కు పీపీటీ ద్వారా వివరించలేదని తెలిపారు. జిల్లాలో కలెక్టర్ పనితీరును చైర్మన్ కొనియాడారు. సమావేశ అనంతరం ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కే.నీలాదేవి, లక్ష్మీనారాయణ కలెక్టర్‌ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## మ్యుటేషన్ కోసం లంచం డిమాండ్. ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఆర్ఐ



**మెదక్, :** మెదక్ మున్సిపల్ కార్యాలయం లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగాయి. మెదక్ మున్సిపాలిటీ 2వ వార్డ్‌కు చెందిన శివ కుమార్ తన అక్క పేరు మీద ఉన్న ఇంటి స్థలాన్ని తన పేరు మీదకు మ్యుటేషన్ చేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను కోరాడు. దానికి మున్సిపాలిటీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్య రూ.20 వేలు లంచం డిమాండ్ చేశాడు.అందులో భాగంగా రూ.12 వేల ఒప్పందం కుదిరింది. దీనితో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. అందులో భాగంగా ఇవాళ మధ్యాహ్నం మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బాధితుడు నుండి రూ.12 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జానయ్యను అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు. ఈ సోదాలో సీఐలు వెంకటేశ్వర్లు, రమేష్, రామారావు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాత మొబైల్స్ ఇచ్చి ప్లాస్టిక్ వస్తువులు తీసుకెళ్లండి



**ఆదిలాబాద్ :** మీ ఇంట్లో పనికిరాని పాత మొబైల్‌ను ఇస్తే ప్లాస్టిక్ వస్తువులు ఇస్తామని మీ ఊళ్లో తిరుగుతున్నారా? ప్లాస్టిక్ వస్తువులకు ఆశపడితే ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉంది. ఇలాగే ఆటోలో వీధి వీధి తిరుగుతూ పాత మొబైల్స్‌ను సేకరించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఓ ముఠా గుట్టు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రట్టయ్యింది. ఆరుగురు నిందితులతో కూడిన బిహార్ ముఠాను ఆదిలాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మీడియాకు తెలిపారు.పాత, పనికిరాని మొబైల్స్‌ను ఇస్తే ప్లాస్టిక్ వస్తువులను ఇస్తామని బిహార్‌కు చెందిన ముఠా సభ్యులు గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతారు.ఊరూరు తిరిగి పాత ఫోన్లను సేకరిస్తారు. అనంతరం ఫేక్ ఐడీ కార్డులతో తీసుకున్న సిమ్ కార్డులను అందులో వేసి, వాటితో సైబర్ నేరాలకు పాల్పడుతుంటారు. ఆ ఫోన్ నంబర్లతో అమాయక ప్రజలకు ఫోన్ చేసి, బ్యాంకు అధికారులమని నమ్మించి డబ్బులు కాజేస్తుంటారు.ఆ వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మీడియాకు తెలిపారు.పాత, పనికిరాని మొబైల్స్‌ను ఇస్తే ప్లాస్టిక్ వసువులను ఇస్తామని పట్టణాల్లో తిరు గుతారు. ఈ ముఠా గురించి ఆదిలాబాద్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకు న్నారు.ఆరుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి, వారి దగ్గర నుంచి 2015 పాత మొబైల్స్, 105 సిమ్ కార్డులు, 5 ద్విచక్రవా హనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలోని సభ్యులు ఇప్పటికే రాష్ట్రంలోని 12 వేల మొబైల్స్‌ను సేకరించి, వివిధ సైబర్ నేరాలకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

## గద్దర్ అవార్డులకు నోటిఫికేషన్ ఉత్తమ చిత్రాలకు పురస్కారాలు



**తెలంగాణ :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ అవార్డ్స్'ను ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వలన ఈ వేడుక ఉగాది నుంచి ఏప్రిల్ మొదటివారంలో నిర్వహించబోతున్నట్లు క్లారిటీ ఇచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014) నుంచి 2013 వరకు ఒక్కో సినిమాకు ఉత్తమ చలన చిత్రం అవార్డును ఇవ్వబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ అవార్డుల విధివిధానాలను ఇటీవల ఖరారు చేసిన ప్రభుత్వం, మార్చి 13 నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది.ఈ వేడు కలలో సినిమా నటులతో పాటు దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక విద్యా, సామాజిక ఔచిత్యం, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే చిత్రాలు, బాలల సినిమాలు, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర ఆధారిత చిత్రాల విభాగాల్లో ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. చేయాలని భావిస్తోంది.నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఈ గౌరవాన్ని అందించనున్నారు. అలాగే తెలంగాణ సినిమా రంగంలో అసాధారణ సేవలు అందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో కూడా ప్రత్యేక పురస్కారాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పదో తరగతి విద్యార్థులకు కేటీఆర్ చిరుకానుక

**సిరిసిల్ల రూరల్,:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదో తరగతి విద్యార్థులకు చిరుకానుక అంద జేస్తున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయనున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ పేరుతో గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు అందజేస్తున్నారు. మంగళవారం నియోజక వర్గంలోని సిరిసిల్ల పట్టణం, తంగళ్లపల్లి, ఎల్లారెడ్డి పేట, వీర్ణపల్లి, గంభిరావుపేట, ముస్తాబాద్‌లోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్‌లలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు అందివ్వనున్నారు. దీనికోసం పార్టీ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు పంపిణీకి తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పదో





తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారని, పరీక్ష రాయబోతున్న పదో తరగతి విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపినట్లు పార్టీ నేతలు తెలిపారు.

# చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్




**హైదరాబాద్ :** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్ లో గల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిన్న తెల్లవారుజామునజరిగిన చోరికి సంబంధించి ఇద్దరు నిందితులను జీడిమెట్ల పోలిసులు అరెస్టు చేశారు..నిందితుల వద్ద నుండి దేవాలయంలో దొంగిలించిన ఆభరణాలు, పూజా సామాగ్రి (నాగ భరణం, పంచలోహ విగ్రహాలు, హారతి పళ్లెం, నీటిదార పాత్ర) స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించామని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలనగర్ డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు.

# సింబయాసిస్ యూనివర్సిటీలో లా విద్యార్థి అనుమానాస్పద మృతి




**నందిగామ:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని మొదల్లగూడ శివారులో ఉన్న ఇంటర్నేషనల్ సింబయాసిస్ డీమ్డ్ వర్సి టీలో విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. ఢిల్లీకి చెందిన షాగ్నిక్ వర్సిటీ హాస్టల్‌లో ఉంటూ లా మూడో ఏడాది చదువు తున్నాడు. సోమవారం రాత్రి వాష్ రూమ్‌కి వెళ్లిన షాగ్నిక్.. అందులోనే కింద పడిపోయి విగతజీవిగా ఉన్నాడు. గుర్తించిన విద్యార్థులు అతడిని దవాఖానకు తరలించగా అప్పటికే మరణించినట్లు నిర్ధారిం చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘ టనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అను మానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత ఆయన మృతికిగల కారణాలు తెలుస్తా యన్నారు. కాగా, షాగ్నిక్ గుండెపోటుతో మర ణించినట్లు వర్సిటీ యాజమాన్యం వెల్లడించింది.

# కమాండెంట్ గంగారాం మృతిపట్ల కేటీఆర్ సంతాపంలంగాణ





**హైదరాబాద్ :** సచివాలయ మాజీ సీఎస్ఓ, 17వ పోలీసు బెటాలియన్ కమాండెంట్ గంగారాం (58) మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పోలీసు శాఖకు ఉన్నతంగా సేవలందిస్తున్న గంగారాం మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కాగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ గంగారాం సోమవారం రాత్రి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి తన బ్యాచ్ మెంట్ అయిన సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లారు. స్నేహితుడిని కలిసి తిరిగి ఇంటికి బయల్దేరారు. ఈ క్రమంలో లిఫ్ట్ ఎక్కేందుకు బటన్ నొక్కగా.. డోర్ తెరచుకుంది. లిఫ్ట రాకపోయినా గేటు తెరచుకోవడంతో అది గమనించని గంగారాం మూడో అంతస్తు నుంచి గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్‌పై పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించేలోపే గంగారాం మృతిచెందారు.

# ప్రకృతి ఒడిలో వట్టెం వెంకటేశ్వర స్వామి ఆలయం 12 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

**బిజినేపల్లి :** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వట్టెం అడ్డగట్టుపై ప్రకృతి బడిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమైంది. ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మార్చి 15న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగనుంది. ఆలయ చరిత్ర1978-1981 మధ్య కాలంలో గుడ్లనర్వకు చెందిన నర్సింహారావు వట్టెం శివారులోని అడ్డగట్టుపై కుసుమ,హరినాథ్ ఆశ్రమం నిర్మించుకొని కొండపై వెంకన్న ఆలయాన్ని నిర్మించాలని కోరుకున్నాడు. పురాతన విగ్రహాన్ని ఆసరాగా చేసుకొని ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేయాలని సంకల్పించుకున్నారు. వట్టెం గ్రామస్తులైన సందడి రంగా రెడ్డి 1983లో సివిల్ ఇంజినీర్ గా పనిచేసి ఆనం తరం వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలనే కోరిక ఉండేది. కాగా 1983లో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు. 1985 నుంచి రంగారెడ్డి శేష జీవితమంతా భగవంతుడి సేవ కోసం అంకితం చేశారు. 1986, మేలో వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటినుంచి ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ పేదల తిరుపతిగా పేరుగాంచింది. 1988లో ఆలయ ప్రాంగణంలో కల్యాణమండపాన్ని నిర్మించారు. 1994లో నాటి ముఖ్యమంత్రి కోట్ల విజయాస్కరెడ్డి ధ్యానమందిరానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వరాహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. 1999 లో నాగర్ కర్నూలు చెందిన సుబ్బారెడ్డి వాస ఈశ్వరయ్య హకీం మురళి సహకారంతో



నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఆంజనేయుడు, గరుడపక్షి విగ్ర హాలు, వసతిగృహాలు ప్రతిష్ఠించారు. అప్పటినుంచి ఆలయం రోడ్లు, రేకులషెడ్ను నిర్మించారు. 2021లో రామా నుజాచార్యుల విగ్రహాన్ని అనంత నర్సింహారెడ్డి,సుకన్య ఆర్థిక సాయంతో ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నిధులతో గోశాల, శ్రీకృష్ణ, గోమాత విగ్రహాలను ఏర్పాటు చేశా రు. అలాగే అద్దా లమేడ, ధ్యాన మందిరం, ముఖద్వారం నిర్మిం చారు. 1999లో 12ఏండ్లకు ఒకసారి పుష్కరో త్సవం నిర్వహిం చారు. 2011లో ద్వితీయ పుష్కరోత్సవాన్ని నిర్వహించారు. ఏటా సంక్రాం తికి గోదా వెంకన్న కల్యానోత్సవం,శ్రీరామనవమికి రాములోరి కల్యాణం, వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, పండుగ రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూవస్తున్నారు. 17 వరకు బ్రహ్మోత్సవాలు12న అలం కారం, రాజభోగ నివేదన అర్చన,సేవాకాలం, నివేదన, హోమం, అంకురార్పణ 13న తిరుచి సేవా, సంతానార్తులకి గరుడ ప్రసాద వితరణ, శేష వాహన సేవ 14న ఎదుర్కోళ్ల ఉత్సవం హనుమద్ వాహన సేవ 15న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం, గరుడ వాహన సేవ 16న కల్ప వృక్షవాహనసేవ17న మహాపూర్ణాహుతి,పల్లకిసేవ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రోబోతో రెస్క్యూ ఆపరేషన్ అన్వి రోబోతో టన్నెల్లోకి వెళ్లిన 110 మంది

**అచ్చంపేట, :** దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో ఏడుగురి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజుకు చేరుకుంది. సొరంగం లోపల టీబీఎం మిషన్ ముందు 50 మీటర్లు అత్యంత ప్రమాదకర పరిస్థితి నెలకొన్నది. అక్కడ రెస్క్యూ బృందాల ప్రాణాలకు ప్రమాదం ఉండడంతో అన్వి రోబోను రంగంలోకి దించారు. మంగళవారం ఉదయం షిఫ్టులో 110 మంది సహాయక బృందాలతో పాటు అన్వి రోబో బృందంతో లోకో ట్రైన్ ద్వారా లోపలికి వెళ్లారు. అన్వి రోబోను ప్రత్యేక వాహనంలో రోబో బృందం మంగళవారం ఉదయం టన్నెల్ వద్దకు





చేరుకున్నది. రోబోతో పాటు దానిని ఆపరేట్ చేసే బృందం లోకో ట్రైన్ ద్వారా లోపలికి వెళ్లారు. మార్నింగ్ షిఫ్టులో లోపలికి వెళ్లిన సహాయక బృందం మధ్యాహ్నం 2-3 గంటలకు బయటకు రానున్నారు. సొరంగంలో చిక్కుకున్న 8 మందిలో గురుప్రీత్ సింగ్ మృతదేహం లభ్యమైన ప్రదేశంతో పాటు పక్కన రెండు రోజులపాటు తవ్వకాలు జరిపారు. కేరళ డాగ్స్, జిపిఆర్ సిస్టం ద్వారా గుర్తించిన %ట1,ట%2 ప్రదేశాలలో సింగరేణి కార్మికులు, ర్యాట్ హోల్ మైనర్లతో పాటు ఇతర బృందాలు సహాయక చర్యలు చేపట్టినా మిగిలిన ఏడుగురి ఆచూకీ లభించడం లేదు. దీంతో లోపల చివరి పాయింట్ వద్ద రెస్క్యూ బృందాలు వెళ్లడానికి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండడంతో అక్కడేమైన మృతదేహాలు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో హైదరాబాద్‌కు చెందిన అన్వి రోబో తో నిపుణులు రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా లోపలికి వెళ్లారు. 13.200 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్ ద్వారా చేరుకుంటారు. అక్కడనుండి 13.850 కిలోమీటర్ల వరకు కాలినడకన శిథిలాలు, మట్టి, బురద, రెండు ఎస్కవేటర్ల మట్టి, శిథిలాల మధ్య జాగ్రత్తలు పాటిస్తూ చేరుకోవాల్సి ఉంటుంది. టన్నెల్‌లో దాదాపు 150 మీటర్ల విస్తీర్ణంలో 16 ఫీట్ల ఎత్తులో మట్టి, బురద, శిథిలాలు పేరుకుపోయి ఉన్నాయి. వాటిని తొలగించడానికి చాలా రోజుల సమయం పట్టనుంది. అయితే కేరళ క్యాడర్ డాగ్స్ సూచించిన ప్రదేశాలలో తవ్వకాలను జరుపుతున్నారు. 17 రోజులపాటు నిరంతరం శ్రమించిన రెస్క్యూ బృందాలకు కార్మికుల జాడ లభించకపోవడంతో రోబో ద్వారా అయినా ఆచూకీ లభిస్తుందనే ఆశతో రంగంలోకి దింపారు. మానవులు చేరుకోలేని ప్రదేశానికి రోబోను పంపి సహాయక చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా ఉన్నతాధికారులు రెస్క్యూ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నారు. టీబీఎం మిషన్ భాగాలు టన్నెల్ నిండా ఉన్నాయి. దీంతో సహాయక బృందాలు మరింత ముందుకు వెళ్లడానికి టీబీఎం మిషన్ భాగాలను కట్ చేసి కుడి వైపు నుంచి లోపలికి వెళ్లడానికి దారిని ఏర్పాటు చేశారు. లోపల శిథిలాలు, మట్టి, బురద సహాయక చర్యలకు అడ్డంకిగా మారడంతోపాటు నీటి ఊట కొనసాగుతూ ఉండటంతో సహాయక బృందాలు జాగ్రత్తలు పాటిస్తూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. డీ వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతున్నది. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోశ్‌లు ఎప్పటికప్పుడు రెస్క్యూ బృందాల ప్రతినిధులతో సమీక్షలు నిర్వహిస్తూ చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ చర్యలు చేపడుతున్నారు. 14 బృందాలతో పాటు సింగరేణి కార్మికులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. లోపలికి వెళ్లిన సిబ్బంది తమ వెంట వాటర్ బాటిల్, బిస్కెట్లు, టిఫిన్, సహాయక చర్యలకు అవసరమైన సామాగ్రితో వెళ్లారు.

# ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటెర్టీ అరెస్టు

**మనీలా:** ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటెర్టీనిపోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌పై యుద్ధం చేపట్టిన డ్యుటెర్టీ.. తన పదవీకాలంలో డ్రగ్స్ బాధితులకు విచక్షణారహితంగా చంపేసిన విషయం తెలిసిందే. హాంగ్ కాంగ్ నుంచి వచ్చిన డ్యుటెర్టీని మనీలా విమానాశ్రయంలో అరెస్టు చేశా రు. యాంటీ డ్రగ్స్ ఊచకోత సమయంలో.. 2016 నుంచి 2022 మధ్య వేల సంఖ్యలో జనం చనిపోయారు. డ్రగ్స్‌పై వార్ విషయంలో జైలుకు వెళ్లడానికైనా సిద్ధమే అని 79 ఏళ్ల డ్యుటెర్టి తెలిపారు. డ్యుటెర్టీ అరెస్టు చరిత్రాత్మకం అని ఫిలిప్పీన్స్‌లో ఉన్న అంతర్జాతీయ మానవ హక్కుల కూటమి పేర్కొన్నది. డ్యుటెర్టి పాలన సమయంలో దారుణంగాహత్యలు జరిగాయని, ఆ సామూహిక హత్యలకు డ్యుటెర్టినే బాధ్యుడు అని తెలిపారు. ఐసీసీ నుంచి ఫిలిప్పీన్స్ ఉపసంహరించుకున్నదని, మాజీ



అధ్యక్షుడు డ్యుటెర్టిని అరెస్టు చేయడం అక్రమం అవుతుందని మాజీ అధికార ప్రతినిధి సాల్వడోర్ ప్యానెలో తెలిపారు. ఫిలిప్పీన్స్‌లోని ఓ నగర మేయర్‌గా ఉన్న డ్యుటెర్టి.. అక్కడ డ్రగ్స్ క్రైంపై తీవ్ర పోరాటం చేశారు. ఆ వాగ్దానంతో దేశాధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు. ఆ తర్వాత డ్రగ్స్ అనుమానితుల్ని షూట్ చేసే ఆదేశాలకు ఇచ్చారు. మనీలా విమానాశ్రయంలోడ్రగ్స్‌పై చేపట్టిన యుద్ధంలో సుమారు ఆరు వేల మంది మరణించినట్లు తెలుస్తోంది. అయితే ఆ సంఖ్య ఎక్కువ ఉండే అవకాశాలు ఉన్నట్లు మానవ హక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. 30 లక్షల మంది యూదులను హిట్లర్ హతమార్చాడని, ఫిలిప్పీన్స్‌లో ఉన్న 30 లక్షల మంది డ్రగ్ ఉన్మాదుల్ని చంపనున్నట్లు డ్యుటెర్టి ఓ సారి ఎప్పారు. 2016లో తొలిసారి ఐసీసీ డ్యుటెర్టిపై కేసు నమోదు చేసింది. 2021లో విచారణ మొదలుపెట్టింది. డ్యుటెర్టి కూమార్తె సారా డ్యుటెర్టి ప్రస్తుతం ఫిలిప్పీన్స్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. 2028లో జరిగే దేశాధ్యక్ష ఎన్నికల్లో ఆమె ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీపడే అవకాశాలు ఉన్నాయి.

# ఒక వైపు రోబోలు మరో వైపు డాగ్స్

**అమ్రాబాద్,:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకుపోయిన కార్మికుల ఆచూకీ కోసం ఒక వైపు రోబోలు.. మరో వైపు క్యాడివల్ డాగ్స్‌లతో అన్వేషణకు రెస్క్యూ సిబ్బంది సిద్ధమయ్యారు. ఇప్పటికే డాగ్స్ తో వెతుకులాట ప్రారంభం కాగా ప్రస్తుతం రోబోతో ట్రయల్ రన్ నిర్వహించారు. బహుశ సాయంత్రం నుంచి రోబోలు పూర్తి స్థాయిలో రంగంలోకి దిగనున్నాయి. మద్రాస్ ఐఐటీ కి చెందిన అన్వి రోబో బృందం సహాయక చర్యలలో భాగస్వాములయ్యారు. సొరంగాల్లో చిక్కుకుపోయిన మరో ఏడుగురు ఆచూకీ కోసం వివిధ రూపాలలో అన్వేషణ కొనసాగుతోంది. 20 మీటర్ల దూరం




ప్రమాదకర పరిస్థితులుసొరంగం లో ప్రమాదం జరిగిన చివరి ప్రదేశం అంటే 20 మీటర్ల దూరం పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని, దీంతో ఆయా ప్రదేశంలో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. ముఖ్యంగా జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ గుర్తించిన డి 1 డి2 ప్రదేశాలలో తీవ్ర అన్వేషణ కొనసాగుతోంది. సొరంగంలోకి మొదటి షిఫ్ట్ లో కేడవర డాగ్స్, రోబో ల బృందం తోపాటు 110 మంది వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది సహాయక చర్యలలో పాల్గొంటున్నారు. ప్రతికూలంగా ఉన్న చివరి ప్రదేశంలో టీబీఎం భాగాలను రైల్వే సిబ్బంది తొలగిస్తుండగా రాడ్ హోల్ మైనర్స్ , సింగరేణి రెస్క్యూ టీమ్స్ తో కలిసి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వీటిని కలిపి తాగండి ఎంతో లాభం కలుగుతుంది



రోజూ చాలా మంది ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి మళ్లీ రాత్రి నిద్రించే వరకు కూడా టీ లేదా కాఫీలను తెగ తాగేస్తుంటారు. అయితే టీ, కాఫీలను మోతాదులో తాగితే ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మరీ అతిగా సేవిస్తే మాత్రం ఆరోగ్యానికి హాని జరుగుతుంది. టీ, కాఫీలను అతిగా సేవించడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయి. అయితే ఇలా జరగకుండా టీ, కాఫీలను తాగాలంటే మీరు రోజూ తాగే వాటిలో పలు మసాలా దినుసులను కలుపుకోవాలి. ఇవి మన వంట ఇంట్లోనే ఉంటాయి. మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలలో ఈ మసాలా పదార్థాలను కలిపి తాగితే రుచికి రుచి లభించడంతోపాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఈ మసాలా పదార్థాలను టీ లేదా కాఫీలలో కలపడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యంగా కూడా సరిగ్గా ఉంటుంది. అల్లం, దాల్చిన చెక్క. మీరు రోజూ తాగే టీ లేదా కాఫీలో అల్లం కలిపి తాగండి. అల్లాన్ని వేసి అవి తయారు చేసి తాగండి. అల్లంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి రోగాల నుంచి మనల్ని రక్షిస్తాయి. ముఖ్యంగా అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్కను కూడా టీ, కాఫీలలో కలిపి సేవించవచ్చు. దీన్ని మరిగించాల్సిన పనిలేదు. కాస్త పొడి వేసుకుని కలిపి తాగినా చాలు, ప్రయోజనం ఉంటుంది. దాల్చిన చెక్కలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కనుక ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. పుదీనా ఆకులు..పుదీనా ఆకులను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తాగవచ్చు. పుదీనా ఆకుల్లో మెంథాల్ ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు దోహదం చేస్తుంది. వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తుంది. పుదీనాను తీసుకుంటే జీర్ణక్రియ సైతం మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆయుర్వేద పరంగా తులసికి ఎంతో ప్రాధాన్యత ఉంది. తులసి ఆకుల్లో మన రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయి. కనుక టీ లేదా కాఫీలో తులసి ఆకులను వేసి మరిగించి తాగవచ్చు. ఈ పానీయాలను సేవిస్తే రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే గులాబీ పువ్వుల రెక్కలతోనూ టీ, కాఫీ తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా చూస్తాయి. యాలకులు. .కలపడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. యాల కులతోనూ టీ లేదా కాఫీ తయారు చేసి తాగవచ్చు. ఈ పానీయాలు ఇలా చేస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజ నాలను కూడా అందిస్తాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. అలాగే సోంపు గింజలను కూడా టీ లేదా కాఫీలో వేసి మరిగించి తీసుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో ఇమ్యూనిటీ పెరుగు తుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పలు రకాల మసాలా పదార్థాలను మీరు రోజూ తాగే టీ, కాఫీలలో వేసి మరిగించి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.

# పసి కిడ్నీలు పదిలం



ఒకప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ సమస్య అరుదుగా వినిపించేది. మారిన జీవన విధానం కారణంగా కిడ్నీ బాధితుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. వయసు పైబడిన వారిలో అధికంగా కనిపించే ఈ రుగ్మత ఇప్పుడు చిన్నారులనూ కబళిస్తున్నది. యూరిన్ ఇన్ఫెక్షన్లు మొదలుకొని కిడ్నీ ఫెయిల్యూర్స్ లాంటి సమస్యలు పిల్లల్లోనూ ఎక్కువగా కనిపి స్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నెలల వయసున్న పిల్లల్లో కూడా కిడ్నీ సమస్యలు ఏర్ప డవచ్చు. అయితే ప్రధానంగా పిల్లల్లో యూరిన్ ఇన్ఫెక్షన్, కిడ్నీల్లో వాపు, రాళ్లు, రిఫ్లక్స్, నెఫ్రోటిక్ సిండ్రోమ్, అక్యూట్ రీనల్ ఫెయి ల్యూర్, క్రానిక్ రీనల్ ఫెయిల్యూర్ తదితర సమ స్యలు ఉత్పన్నమవుతాయి. నెలల వయసున్న చిన్నారుల నుంచి 16 ఏండ్ల పిల్లల వరకు మూ త్రంలో ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కొంత మంది శిశువుల్లో పుట్టుకతోనే కిడ్నీ అస్వాభావికంగా ఉంటుంది. అంటే కిడ్నీలో వాపు ఉంటుంది. దీనినే వైద్యపరిభాషలో 'హైడ్రో నెఫ్రోసిస్' అంటారు. దీని వల్లే యూరిన్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కిడ్నీ వ్యవస్థలో రెండు కిడ్నీలు, యూరేటర్, యూరినరీ బ్లాడర్ ఉంటాయి. మూ త్రం కిడ్నీ నుంచి యురేటర్ ద్వారా యూరినరీ బ్లాడర్‌లోకి వచ్చి అక్కడి నుంచి బయటికి వస్తుంది. కానీ, కొంత మంది పిల్లల్లో కిడ్నీ నుంచి వచ్చిన మూత్రం యూరినరీ బ్లాడర్‌కు వచ్చి అక్కడి నుంచి బయటికి రాకుండా తిరిగి వెనక్కి వెళ్లి కిడ్నీకి చేరుతుంది. దీనినే రిఫ్లక్స్ లేదా వీయూఆర్ (వెసికో యూరెటరిక్ రిఫ్లక్స్) అంటారు. ఈ సమస్య ఉన్న వారికి కిడ్నీలో మచ్చలు ఏర్పడి, వాటి పనితీరు మందగిస్తుంది. అందుకని పిల్లల్లో యూరిన్ ఇన్ఫెక్షన్ తలెత్తినప్పుడు ముందుగా కిడ్నీలో వాపు, రిఫ్లక్స్ ఉందో లేదో తెలుస ుకోవాలి. అందుకోసం ఎంసీయూజీ స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఈ రిఫ్లక్స్‌లో మొత్తం 5 గ్రేడ్లు ఉంటాయి. వీటిలో గ్రేడ్-1నుంచి గ్రేడ్-3 వరకు లోగ్రేడ్ అంటారు. ఈ లోగ్రేడ్ రిఫ్లక్స్ ఉన్న పిల్లల్లో వయసు పెరిగే కొద్దీ సమస్య దాన ంతట అదే తగ్గుముఖం పడుతుంది. గ్రేడ్-4, గ్రేడ్-5 హైగ్రేడ్ అంటారు. అయితే హైగ్రేడ్ రిఫ్లక్స్ ఉన్న పిల్లల విషయానికి వస్తే.. వయసు పెరిగే కొద్దీ ఈ సమస్య తగ్గే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. ఒకవేళ సమస్య తగ్గని పిల్లలకు యూరెటరిక్ రీ-ఇంప్లాంటేషన్ సర్జరీ చేసి చికిత్స అందిస్తారు. ఈ మధ్య చాలామంది పిల్లలు కిడ్నీ స్టోన్స్ సమస్యతో బాధప డుత ున్నారు. పిల్లల కిడ్నీలో రాళ్లు రావడానికి ఆహార నియమాలు పాటించ కపోవడమే ప్రధాన కార ణం. ఎక్కువ మోతాదులో మాంసాహారం తీసుకున్నా లేదా ఉప్పుతో కూడిన పదార్థాలు అధి కంగా తీసుకక వాహనం ప్రయా ణించాలంటే ఇంధనం ఎంత అవసరమో..

# ఆరోగ్యకరం మధ్యధరా ఆహారం



ఐరోపా, ఆఫ్రికా ఖండాల మధ్య ఉన్న సముద్రమే మధ్యధరా సముద్రం. దీనికి చుట్టుపక్కల దేశాల్లో ఉండే ప్రజలు ప్రధానంగా తీసుకునే ఆహారాన్ని మధ్యధరా ఆహార విధానం (మెడిటరేనియన్ డైట్) అని పిలుస్తారు. ఈ ఆహార విధానాన్ని అనుసరించే వాళ్లు మిగిలిన వాళ్లతో పోలిస్తే ఎక్కువ ఆరోగ్యంగా ఉంటారు. ఎక్కువ కాలం జీవిస్తారు. కాబట్టి, మెడిటరేనియన్ డైట్‌ను ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తుంటారు. అంతేకాదు బరువు తగ్గడంలోనూ ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని 'ఫిజీషియన్స్ కమిటీ ఫర్ రెస్పాండిబుల్ మెడిసిన్' నేతృత్వంలో జరిగిన అధ్యయనం తెలిపింది. దీనికోసం కొంత మందిని పరిశీలనకు ఎంచుకున్నారు. వారిని రెండు వర్గాలుగా విభజించారు. పదహారు వారాలపాటు మెడిటరేనియన్ ఆహారం, ఆ తర్వాత మరో పదహారు వారాలపాటు ఇతర ఆహారాన్ని తీసుకోవాల్సిందిగా వారికి సూ చించారు. ఆ తర్వాత వారిని పరిశీలిస్తే మెడిటరేనియన్ ఆహారం తిన్న తర్వాత బరువు తగ్గి నట్టు గుర్తించారు. అంతేకాదు గుండెపోటు, పక్షవాతం, మధుమేహం, ఫ్యాటీ లివర్ డిసీజ్ లాంటి వ్యాధుల నుంచి రక్షణ కూడా లభిస్తుందని తెలిపారు. ఏముంటాయి ఇందులో? తాజాపండ్లు, కూరగాయలు, క్వినోవా, దంపుడు బియ్యం (బ్రౌన్ రైస్), ఆలివ్ ఆయిల్, చేపలు, లెగ్యూమ్స్, పౌల్ట్రీ ఆహారం, గింజలు వంటివి మధ్యధరా ఆహారంలో ప్రధానంగా ఉంటాయి.

# చట్టసభలను చులకన చేయడం తగదు !

చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచు కునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు. ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు.

ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు. సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నియామకాలు చేసే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా సభ్యుడు. ఉదాహరణకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి నియామకం. అటువంటి నియామకాలప్పుడు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధీర్ రంజన్ చౌదరిని సంప్రదించింది.

ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రతిపక్షనేత హోదా కావాలని జగన్ పట్టుబట్టడం అసమంజసం. తనకు దక్కదని తెలిసి కూడా ఆ హోదా కోసం ఆరాటపడటం హుందాతనం అనిపించు కోదు. సభలో మాట్లాడటానికి కేటాయించే సమయం రాజకీయ పక్ష సభ్యుల సంఖ్యాబలం మీద ఆధారపడి ఉంటుంది. మాట్లాడే హక్కు ప్రతి సభ్యుడికీ ఉంటుంది. ఎంతసేపు అనేది సభాపతి నిర్ణయం. ప్రతిపక్షనేత గనుక కచ్చితంగా ఇంత సమయం కేటాయించాలి అన్న నిబంధన ఏమీ లేదు. తనకు 40 శాతం ఓట్లు వేసిన ప్రజల పక్షాన పోరాడాల్సిన సమయంలో హోదా ఇవ్వలేదనే వంకతో అసెంబ్లీకి రాకపోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది కెసిఆర్, జగన్ ఇద్దరికీ వర్తిస్తుంది. సభకు ఎన్నికయ్యాక సమావేవాలకు హాజరు కావాల్సిందే. ప్రజల పక్షాన నిలబడాల్సిందే. అంతే తప్ప తమ మూర్ఖ వాదనలతో ప్రజలను చులకన చేయడం సరికాదు.

# యూపిఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే యోచన

# మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి11:** యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు అందరూ అలవాటు పడ్డారు. ప్రజలు నగదు లావాదేవీలను పక్కన పెట్టారు. మోడీ పిలుపుతో అంతా ఆన్‌లైన్‌లకు అలవాటు పడ్డారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇప్పటికే జిఎస్టీ తదితర భారాలు తప్పడం లేదు. బ్యాంకు లావాదేవీలపైనా భారం పడుతోంది. ఇవి చాలవన్నట్లుగా ఇప్పుడు యూపిఐ పేమెంట్లపై మోడీ దృష్టి పడిందని అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకుఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?' అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రాజెక్టుల తయారీ- పరిశోధన మెలకువల పై కార్యశాల

**సిద్ధిపేట జిల్లా ,**
ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి కళాశాల అటానమస్ లో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ' ప్రాజెక్టుల తయారీ - పరిశోధన మెలకువలు' అనే' అంశంపై డిగ్రీ , పీజీ చివరి సెమిస్టర్ విద్యార్థులకు ఒక రోజు కార్యశాలను నిర్వహించడం జరిగింది 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ కే కృష్ణ చైతన్య ముఖ్య వక్త గా మాట్లాడుతూ ప్రాజెక్టు రూపకల్పనలో పాటించవలసిన మెలకువలను, నివేదికలు తయారుచేసి సమర్పించవలసిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో సామాజిక సమస్యల పట్ల, అవగాహన, సూక్ష్మ పరిశీలన పరిశోధన తృష్ణ పెంచుటకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగా న్ని అభినందించారు. నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో నాణ్యమైన ప్రాజెక్టులు రావడం వల్ల తర్వాత కాలంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాల విషయంలో ఇవి ఉపయోగపడ తాయని గణాంక మరియు సాంకేతిక సాధనాల విషయంలో మంచి నైపుణ్యం పొందవచ్చు అని వివరించారు . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కామర్స్ విభాగానికి అభినందనలు తెలియజేశారు విద్యార్థులు సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని పరిశోధన మెలకువలతో మంచి ప్రాజెక్టులను రూపొందించాలని కోరారు. అనంతరం కార్యశాల కన్వీనర్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అధిపతి .డా గోపాల సుదర్శనం కార్యశాల లక్ష్యాలను,ఉద్దేశాలను వివరించారు. పరిశోధనా సమస్యల గుర్తింపు, పరిష్కార మార్గాలు, ఫలితాల విశ్లేషణ సాధనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి అయోధ్య రెడ్డి, సులేమాన్ అహ్మద్, డాక్టర్ ఉమా మహేశ్వరి, గురుచరణ్ దాసు, డాక్టర్ టి శ్రీని వాస్ తో పాటు వాణిజ్య వ్యాపార శాస్త్ర విభా గాల అధ్యాపకులు, కళాశాల ఆచార్యులు పాల్గొన్నారు...






# తప్పకుండా పిల్లలకు అలవాటు చేయండి.

**ఎడమ వైపు నిద్ర పోవడం మంచిది ప్రకృతి వైద్యుడు డాక్టర్ "పెంటస్వామి**



**సిద్దిపేట :** భోజనం చేసిన తర్వాత ఆహారాన్ని పచనం ( జీర్ణం)చెయ్యటానికి జఠరాగ్ని ప్రదీప్తమవుతుంది . మెదటగా మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది . అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది . అందు వలన నిద్ర వస్తుంది . నిద్ర పోవడం మంచిది. ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనంవేయండి . రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు . కనీసం 2 గంటలతర్వాత నిద్ర పోవాలి . మీరు వెంటనే నిద్ర పోవడం వలన డయాబెటీస్, హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదముంది .పడుకునే విధానం:ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి క్రిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . దీనిని లివామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు . మన శరీరంలో సూర్యనాడి , చంద్ర నాడి మరియు మధ్యనాడి అనే మూడు నాడులున్నాయి . సూర్యనాడి భోజనాన్ని జీర్ణం చెయ్యటానికి పనికొస్తుంది . ఈ సూర్య నాడి ఎడమ వైపు తిరిగి పడుకుంటే చక్కగా పని చేస్తుంది . మీరు అలసత్వానికి గురైయినపుడు , ఇలా ఎడమ వైపున తిరిగి పడుకొనుట వలన అలసత్వం తొలగి పోతుంది . మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు .ప్రయోజనాలు 1 . గురక తగ్గిపోవును . 2. గర్బిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది . గర్భాశయంకు , కడుపులోని పిండమునకు మరియు మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగును. 3 . భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . 4 . వీపు , మెడ నొప్పులున్నవారు ఉపశమనం పొందెదరు . 5 . శరీరంలో వున్న విషాలని , వ్యర్థ పదా ర్థలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది .6 . తీవ్రమైన అనారోగ్యానికి కారణమైన విష పదార్థాలు బయటికి నెట్టి వేయ బడును .7 . కాలేయం మరియు మూత్ర పిం డాలు సక్రమంగా పని చేస్తాయి . 8 . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగును . 9 . గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేయును . 10 . గుండెలోని మంటను నిరోధిస్తుంది . కడుపులోని ఆమ్లాలు శాంతిస్తాయి . 11 . ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు . 12 . కొవ్వు పదార్థాలు సులభంగా జీర్ణం అవుతాయి . 13 . మెదడు చురుకుగా పని చేస్తుంది . 14 . పార్కిన్సన్ మరియు అల్జీమర్ వ్యాధులను కంట్రోలు చేస్తుంది . 15 . ఆయుర్వేధం ప్రకారం ఎడమ వైపున తిరిగి పడుకొనే విధానం చాలా ఉత్తమమైన పద్ధతి. ప్రతి ఒక్కరు వారి వారి పద్దతులలో నిద్రపోతారు . కావున వెంటనే మీరు మీ పద్ధతిని మార్చుకోవాలంటే చాలా కష్టం . కాని మీరు మీ ఆరోగ్యం కొరకు కొద్దిగా ప్రయత్నం చేస్తే మార్పు చేసుకోవచ్చును . ఎడమ వైపు తిరిగి పడుకొనిన యెడల , మీ శరీరంలో కలిగే మార్పులను ప్రతి రోజు మీరు గమనించ వచ్చును . మీరు ఈ చిన్న మార్పుని చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండి. గమనిక : తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలి . కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలి . ఉత్తరం వైపు తలపెట్టి%జ% పడుకోకూడదు . చదువుకునేందుకు , ఏదైనా అభ్యాసానికి ఉత్తర దిశ మంచిది

# మారుమూల పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

**పేదల సాగులో ఉన్న అటవీ, రెవిన్యూ భూములపై హక్కు కోసం పోరాడదాం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 11.** కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వస్వసించిన ప్రజల నమ్మకానికి అనుగుణంగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నిరంతర కృషి చేస్తున్నారని, అయన చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల స్థాయి కౌన్సిల్ సమావేశం మైలారం గ్రామంలో మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మండల పరిధిలో పేదల సాగులో వున్నా పోడు భూములు, అంబసత్రం భూములు, రెవిన్యూ భూములపై హక్కులు కల్పించాలని అనాదిగా సిపిఐ పోరాడు తోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెదలను భూముల నుంచి దూరం కానివ్వబోమన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలు, సదుపాయాలకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుంది కమ్యూనిస్టు పార్టీనేనని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఉత్సావాలు ఘనంగా నిర్వహించాలని, గ్రామా గ్రామాన ఎర్రజెండా ఎగురవేసి త్యాగధనులు స్మరించుకోవాలన్నారు. రైతులు పండించిన మిర్చి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వి పూర్ణదందర్ రావు, నాయకులు కంటెం సత్యనారాయణ, గుత్తుల సత్యనారాయణ, దారా శ్రీనివాసరావు, కుంజా రాంబాబు, కారం జనార్దన్, శాపావత్ రవి, లగడపాటి రమేష్, ఈ రామారావు, మిర్యాల రాము, దేవరగట్ల రాంబాబు, వెంకట నర్సయ్య, గ్రాబ్రియేలు, రామ్ ప్రసాద్, జలీల్ పాషా, కోడి లింగయ్య, జర్పుల ఉపేందర్, బానోత్ నెహ్రూ, పరుపర్తి రాజు, జోగా రాజబాబు తదితరులుపాల్గొన్నారు

## సిరిసిల్ల పట్టణంలో
# స్కానింగ్ సెంటర్ల తనిఖీ

**రాజన్న సిరిసిల్ల** సిరిసిల్ల పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అనే కార్యక్రమం పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఆర్ రజిత ఆధ్వర్యంలో పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయడం జరిగింది రికార్డులను,రిపోర్టులను పరిశీలించడం జరిగింది.స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు,డాక్టర్లకు పలు సూచనలు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ ఇన్చార్జ్ డాక్టర్ సంపత్ కుమార్,రాజ్ కుమార్,బాలయ్య,ఉమెన్ వెల్ఫేర్ దేవిక,మహేష్ లు పాల్గొన్నారు

# సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ గంగారాం గారు ప్రమాదవశాత్తు మృతి

**రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో బెటాలియన్ కమాండెంట్ గంగారాం గారు అపార్ట్మెంట్ లో రాత్రి లిఫ్ట్ వచ్చిందనుకుని డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లడంతో మూడో ఫ్లోర్ నుంచి ఒకటో ఫ్లోర్లో ఉన్న లిఫ్ట్పై పడ్డారు, ఆసుపత్రికి తరలించే లోపే మరణించారు,సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి గ్రామానికి తీసుకెళ్లడం జరిగింది, గంగారాం గారికి భార్య రేఖ, కొడుకు సతీష్ కుమార్, ఇద్దరు కూతుళ్లు గౌతమి, మీనల్ ఉన్నారు. గంగారం గారు తెలంగాణ సచివాల యంలో సిఎస్ఓ గా పని చేశారు,వీరిది నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామం





# సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోటి తలంబ్రాల దీక్ష

**200 మంది భక్తులు గోటితో వడ్లను ఓలిచారురామయ్య కళ్యానానికి మా తలంబ్రాలు మా అదృష్టంఅద్భుత కార్యక్రమం చేపట్టిన రామకోటి రామరాజును సన్మానించారు**

**సిద్దిపేట :** శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26సంవత్సరాల ఆధ్యాత్మిక కృషిని గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపి ిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం నాడు సిద్దిపేటలోని గణేష్ నగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష ఘనంగా నిర్వహించారు. ఇందులో 200 మంది భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు కి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతో షంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు భక్తులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పెందోటి శ్రీనివాస్, చంద్రమౌళి, రవి, వెంకటేష్, అర్చకులు వెంకటరమణచారి, సీతారామాంజనేయ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు








# పదవ తరగతి స్టూడెంట్స్ కి ఎగ్జామ్ ప్యాడ్స్ ,పెన్నుల అందజేతా

**తంగేళ్లపల్లి మార్చి 11:**
గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా పదవ తరగతి స్టూడెంట్లకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కి ప్యాడ్స్,పెన్నులను పంపినా కేటీఆర్ మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న స్టూడెంట్ కి వాటిని అందజేసిన బీఆర్ఎస్ నాయకులు. విద్యార్థులు బాగా చదువుకుని ప్రతి ఒక్కరూ మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని మాట్లాడిన నాయకులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజభింకర్ రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి ఆంతయ్య,మాజీ ఎంపీపీ పడిగెల మానస రాజు,,పట్టణ అధ్యక్షుడు బండి జగన్,నెరల్ల అనిల్,రమణయ్య ,తిరుపతి,కనక రాజు, తదితరులు పాల్గొన్నారు



# మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష


**తంగళ్ళపల్లి మార్చి 11:**
ఈ రోజు తంగళ్లపల్లి మండల ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ -1, గ్రూప్-2 , గ్రూప్-3 ల తో పాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ తంగళ్ళపల్లి మండల నాయకులు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సవన పెల్లి బాలయ్య, ప్రధాన కార్యదర్శి అవునురి రమేష్, గౌరవ అధ్యక్షులు మల్యాల లచ్చన్న మండల కార్యదర్శి కొమ్మెట దేవయ్య, మహంకాళి రవి, సినియర్ నాయకులు మునిగే శంకర్, మల్లరపు నరేష్ ,రాజశేఖర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..



# పేదల అనుకూల బడ్జెట్ ప్రెవేశపెట్టాలి

**ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తాంఎమ్మెల్యే కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 11.**కొత్తగూడెం ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్టును ప్రెవేశపెడుతుందని ఆశిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ప్రెవేశపెడుతున్న సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు వుమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు కొత్తగూడెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపులపై ఇప్పటికే పలుమార్లు లేఖలు అందించామని తెలిపారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు, సింగరేణి భూగర్భగనులు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టులకు ప్రోత్సహాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తన స్పష్టమైన అభిప్రాయాన్ని సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు



# పద్మశాలీలకు సీఎం రేవంత్ బహిరంగ క్షమాపణ

## పద్మశాలి సంఘం నేతల డిమాండ్



**కరీంనగర్ :**హైదరాబాదులో ఇటీవల అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలను అవమానపరిచే విధంగా చేనేత మగ్గంపై కాళ్ళకు షూ వేస్కుకొని కూర్చోవడం పద్మశాలీల మనోభావాలను దెబ్బతీశాయని మంగళవారం రోజున పద్మశాలి రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌరస్తా వద్ద చేనేత మగ్గం ను పసుపు నీళ్లతో శుద్ధిచేసి



పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిచర్ల రాజు మాట్లాడుతూ పద్మశాలిల మనోభావాలను దెబ్బతీసిన సీఎం రేవంత్ రెడ్డి తమ కులస్తులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే పద్మశాలి చేనేతలకు రైతు భీమా తరహాలో చేనేత భీమా సౌకర్యం కల్పించి, సిఎం ప్రకటించిన రుణమాఫీ వెంటనే అమలు అయ్యే విధంగా జీఓ ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం, ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తేళ్ల చంద్రశేఖర్ ఎలిగేటి శ్రీనివాస్, దుబాల శ్రీనివాస్, గుంజేంటి శివకుమార్, ఘర్దస్ సతీష్, రాష్ట్ర నాయకుడు అడిచెర్ల శ్రీనివాస్, మాసం గణేష్, ఏలిగేటి శ్రీనివాస్ కమలాకర్ మామడాల ప్రభాకర్ సొల్లేటి శుభాష్ దుస సుధాకర్ కొండ రాజు రాజేశం చామనపల్లి పద్మశాలి సంఘం కార్యదర్శి దుడం శ్రీనివాస్, పద్మశాలి నాయకులు , కార్యకర్తలు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పురోగతి కోసం గీతం-పైటెక్ వ్యూహాత్మక భాగస్వామ్యం

**- అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన రెండు సంస్థల ప్రతినిధులు**




**పటాన్ చెరు :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, బెంగళూరులోని పైటెక్ ఎంబెడెడ్ సిస్టమ్స్ తో అధికారికంగా అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఇది విద్యా సహకారం, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందంపై మంగళవారం రెండు సంస్థల కీలక ప్రతినిధులు- గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, పైటెక్ డైరెక్టర్-సేల్స్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ చీఫ్ మురగన్ రంగనాథన్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా 'ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఇండస్ట్రీ 4.0'పై దృష్టి సారించే రెండు రోజుల విద్యార్థుల కార్యశాలను కూడా వారు ప్రారంభించారు. అరుణ్ కుమార్ తన ప్రసంగంలో, విద్యారంగం, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యలో స్పష్టత, సాంకేతికత యొక్క ఆచరణాత్మక అనువర్తనాన్ని పెంచడానికి తాము చేతులు కలుపుతున్నట్టు చెప్పారు. వర్ధమాన ఇంజనీర్లను ప్రోత్సహించడం, వారి వ్యవస్థాపక ప్రయత్నాలలో మద్దతు ఇవ్వడం తమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఒక అవగాహన ఒప్పందమే కాదని, దీని ద్వారా విద్యార్థులను ఆవిష్కరణ, శ్రేష్ఠత వైపు నడిపిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి ఈ అవగాహనపై హర్షాన్ని వ్యక్తంచేస్తూ, ఇది కేవలం అధికారిక ఒప్పందం కంటే ఎక్కువగా ఉండేలా చూసుకోవడంతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు- అన్ని స్థాయిలలో దీనిని అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఈ భాగస్వామ్యం ఈఈసీఈ విభాగంలోనే కాకుండా గీతంలోని అన్ని విభాగాలలో పరిశోధన సంస్కృతిని మారుస్తుందని అభిలషించారు. బీ.టెక్. విద్యార్థులకు ప్రాజెక్టులు, ఎం.టెక్. విద్యార్థులకు పరిశోధనా పనిలో మద్దతు ఇవ్వడానికి పైటెక్ సిద్ధంగా ఉందని ప్రొఫెసర్ శాస్త్రి వెల్లడించారు. ఇది విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే, సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక అనువర్తనంతో అనుసంధానించే ప్రత్యక్ష, పనిచేసే అవగాహనా ఒప్పందంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అభివర్ణించారు. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని, పరిశ్రమ పురోగతికి తగ్గట్టుగా ఎదగాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి స్వాగత వచనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ అవగాహన మేరకు, పైటెక్ గీతంలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేస్తుందని, ఇది శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్ షిప్ అవకాశాలు, ఎంబెడెడ్ సిస్టమ్ లలో పరిశోధనకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ భాగస్వామ్యం గీతంలో విద్యా అనుభవాన్ని మెరుగుపరచడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు తగ్గట్టు అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

# గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో సొమ్ము కేంద్రానిదైతే రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుంది

**అభివృద్ధి పనుల పేరిట, ఆరు గ్యారెంటీలు, . 420 హామీలు, బూటకపు మాటలతో కాంగ్రెస్ నేటికీ ప్రజలను మోసం చేస్తుంది.. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుంది . కేంద్ర ప్రభుత్వ ఈజీఎస్ పనులే నేడు గ్రామాల అభివృద్ధికి పెద్ద దిక్కుగా మారాయి.. గ్రామ అంతర్గత రహదారులు ఈజీఎస్ నిధులతో జరుగుతుంటే, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామాల లింకు రోడ్ల అభివృద్ధి జరుగుతుంది. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఈజీఎస్ పనులపై కాంగ్రెస్ హడావిడి చేస్తూ , రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి గా ప్రచారం చేసుకుంటూ ప్రజల్ని తప్పుదారి పట్టిస్తుంది.. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు.**





**కరీంనగర్ :** కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని , గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ సోకులు పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం రోజున వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు పనులను గంగా డి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలను , ముఖ్యంగా గ్రామపంచాయతీలను ఉత్సవ విగ్రహాంల కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామపంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని , గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయన్నారు. ఉపాధి హామీ పనులతోనే గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు , వీధి దీపాలు , మరుగుదొడ్లు , డంపు యార్డ్ , పల్లె ప్రకృతి వనాలు , స్మశాన వాటికలు లాంటివి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనేజరుగుతున్నాయనా న్నరు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరుగ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు , ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిగా చిత్రీకరించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలన్నారు. గ్రామాల్లో మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను , మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీణవంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు ఆదిరెడ్డి పెద్ది మల్లారెడ్డి గొడుగు వినోద్ శ్రీనివాస్ యాదవ్ దాసరి భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ కొండల్ రెడ్డి ముత్యాల రవీందర్ తిరుమల్ మారం తిరుపతిరెడ్డి హరీష్ ఉట్ల కుమార్ మహంకాళి శ్రీనివాస్ పోలువదలు భూతు అధ్యక్షులు కర్రె నాని మోటం శ్రీనివాస్ పూదరి అనిల్ కర్ర రమణారెడ్డి కొలి పాక శ్రీనివాస్ గూడపు శివ ప్రశాంత్ రాజు పాల్గొన్నారు

# మానవత్వమే అభిమతంగా మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ సేవలు

**గ్రామీణ ప్రాంత మస్జిద్ల ఇమాంలకు ఇఫ్తార్ సామాగ్రిహీర ఫౌండేషన్ ద్వారా 120 గ్రామాల మస్జిద్ల ఇమాం లకు పండుగ బట్టలు..30 మారుమూల పల్లెల్లో ఇఫ్తార్ సామాగ్రి పంపిణీముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ వెల్లడి**



**కరీంనగర్, మార్చి 11:-** మానవత్వమే అభిమతంగా మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇస్లామిక్ సాంప్రదాయ విద్యను అందించడానికి, సేవలందిస్తుందని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. మంగళవారం నగరంలోని రేకుర్తి శేఖాన్ నగర్ లోని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్లో జిల్లాలోని మారుమూల 120 పల్లెల్లో, గ్రామాల్లో (పస్మాంద్ద ఇలాఖా) మస్జిద్లలో పని చేస్తున్న ఇమామ్లకు కుటుంబ సమేతంగా నూతన బట్టలు హీర ఫౌండేషన్ ద్వారా అందించమన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మస్జిద్ ఇమామ్ లకు బియ్యం, వంట సామాగ్రితో పాటు 30 గ్రామాల్లో, మారుమూల పల్లెల్లో నివసించే పేద ముస్లింలను దృష్టిలో పెట్టుకుని ఇఫ్తార్ విందు కోసం పండ్లు, ఖారా, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ మారుమూల ప్రాంతాల్లో పేదలు ఇఫ్తార్ విందులు చేసుకోవడం కష్ట తరమని భావించి ఈ బృహత్తర యజ్ఞం మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గత 25 సంవత్సరాలుగా శ్రీకారం చుట్టిందన్నారు. పవిత్ర రంజాన్ మాసం దాన, ధర్మలా మాసమని, ధనికులపై పేదలకు హక్కు కల్పించిన ధర్మం ఇస్లాం మాత్రమే నన్నారు. ఈనెలలో ఉపవాస దీక్షలు పాటించే ఏవ్యక్తికైనా మంచి నీళ్లు మొదలు పండ్లు, డ్రైఫ్రూట్స్, వంట సామగ్రి రూపంలో సాయం అందించే వారికి సైతం ఉపవాస దీక్షలు పాటించినంత పుణ్యం లభిస్తుందని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లం సెలవిచ్చారని చెప్పారు. ఏటా రంజాన్ మాసం సందర్భంగా, గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న మస్జిద్ ఇమాంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హీర ఫౌండేషన్ కరీంనగర్ ఈబృహత్తర కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టడం, తమకు ఈ పుణ్య కార్యంలో బాగస్వామ్యులు చేయడం సంతోషాదాయకమన్నారు. హీర ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ నగర మున్సిపల్ డివిజన్లతో పాటు ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పల్లెల్లో సుమారు1400 కుటుంబాల్లో రంజాన్ వంట సామాగ్రి కిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. హీర ఫౌండేషన్ కరీంనగర్, మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ శాఖలకు పెద్ద ఎత్తున జకాత్, సదా?త్, అతియా, ఫిత్రాల రూపంలో విరాళాలు అందించి మారుమూల ప్రాంతాల్లో నివసించే పేదలకు సాయం అందించే యజ్ఞం లో బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9346355306ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ నియాజీ, హాఫిజ్ ఫరీదోద్దీన్, కలీం షరీఫ్, ముఖరం, రాఫె, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 100, రూ. 200 నోట్లపై కీలక సమాచారం అందించిన ఆర్‌బీఐ..!



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కూడిన రూ.100, రూ.200 నోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు మంగళవారం ఆర్‌బీఐ వెల్లడించింది. కొత్తగా విడుదల చేయనున్న నోట్ల డిజైన్‌లో ఎలాంటి మార్పులు ఉండవని స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతంలో జారీ చేసిన రూ.100, రూ.200 నోట్లన్నీ చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయి. మొన్నటి వరకు ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ పని చేసిన విషయం తెలిసిందే. ఆయన పదవీకాలం ముగియడంతో డిసెంబర్ 2024లో ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. ఆర్‌బీఐ మహాత్మా గాంధీ కొత్త సిరీస్‌లో రూ.50 కొత్త నోట్లను జారీ చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. కొత్త ఆర్‌బీఐ గవర్నర్ సంతకంతో ఈ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. ప్రస్తుతం ఎక్కువగా శక్తికాంత దాస్ పేరిట ప్రింట్ అయిన నోట్లు చెలామణి అవుతున్నాయి.

# నల్లగొండలో సాగునీటి కొరత లేదు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, :**నల్లగొండ జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఇబ్బంది లేదని,ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. యాసంగి సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందడం లేదని వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. రైతులను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఉదయ సముద్రం ప్రాజెక్టుల కింద ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాంటి నీటి కొరతలేదని ఆమె స్పష్టం చేశారు.రబి పంటలకు సాగునీటి విడుదల నిర్వహణపై మంగళవారం రాష్ట్ర మంత్రులు, చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నేపథ్యంలో మంత్రుల ఆదేశాల మేరకు నల్లగొండ పట్టణ సమీపంలో ఉన్న ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఇరిగేషన్, రెవెన్యూ వ్యవసాయ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 1.5 టిఎంసిల నీటికి గాను 0.86 టీఎంసీల నీటిని ఉదయ సముద్రం ద్వారా వదలడం జరుగుతున్నదన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఉన్న 67,000 ఎకరాలకు ఈ నీరు సాగుబడికి వార బంది ప్రకారం పంట కోత వచ్చేవరకు ఇస్తామని తెలిపారు. అందువల్ల రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఉదయ సముద్రం డి-40 కింద ఉన్న 11 -ఎల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ప్రాజెక్టు కింద నీటి కొరత గాని, తేమ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ఫిబ్రవరి నుండి ఎండలు తీవ్రమైన దృష్ట్యా కొంతవరకు నీరు తగ్గిన మాట వాస్తవమని ఆమె తెలిపారు. ఉదయ సముద్రంకు సాగునీటిని విడుదల చేసిన తర్వాత 30% భూగర్భ జలాలు పెరిగాయని అందువల్ల ఉదయ సముద్రం చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జిల్లాలో ఇరిగేషన్ ఆయకట్టు ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వరి పంటకు వినియోగించుకోవాలని

**మెదక్ జిల్లా పాపన్నపేట** మంగళవారం పాపన్నపేట మండలం ఎల్లాపూర్ శానాయపల్లి పొడిచి నపల్లి గ్రామాల లోని కెనాల్ ఆయ కట్టు చివరి నీటిపారుదల వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వరి పంటకు నీటి వనరులు , కెనాల్ కాలువలు, ఆయా ప్రాంతాలలో ప్రస్తుత యా సంగిలో రైతులు సాగు చేస్తున్న వరి క్షేత్రాలను పరిశీలి ంచారు. బోరుబావుల కింద సాగ ౕవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. వ్యవసాయ అధి కారులను, సంబంధిత రైతు లను వివ రాలు అడిగి తెలుసుకున్నారు ..ఎన్ని ఎకరాల వి స్తీర్ణంలో వరి పంట సాగు చేశారు,, మిగితా విస్తీర్ణంలో వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పదు తుంది, లఅవు తుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తు న్నారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశా రు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఏ.ఈ విజయ్ కు మార్, సంబంధిత అధికారులు రైతులుఉన్నారు.

# అభివృద్ధి పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

**మెదక్? నియోజకవర్గంలో పనులన్నీ వేగవంతం చేసి పూర్తి చేయాలిఏడుపాయలలో ముఖ్యమంత్రి చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి మెదక్?లో అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్? రావు**





**మెదక్ మార్చి 11**
మెదక్? నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధుల పరస్పర సహకారంతో ప్రణాళికబద్దంగా సమన్వయంతో ముందుకు వెళ్ళాలని ఈ విషయంలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్? రావు అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్? సమావేశ మందిరంలో కలెక్టర్? రాహుల్? రాజ్?, అదనపు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్?, నీటి పారుదల, మిషన్? భగీరథ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్? రావు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం అభివృద్ధి శంకుస్థాపనల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. అలాగే ఏడుపాయల ఆలయం వద్ద శాశ్వతంగా ఉండేలా నిర్మాణాల పనులు చేపట్టాలని దీంతో పాటు పంచాయతీరాజ్?, అటవీ శాఖ అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రోహిత్? రావు సమీక్ష సమావేశంలో సూచించారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్టయితే వెంటనే జిల్లా కలెక్టర్?తో పాటు తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కరించానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెదక్? నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు పంచాయతీరాజ్?, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో పెండింగ్? పనులను త్వరితగతిన ప్రారంభించడంతో పాటు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలోని చెరువుల సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అందుకు అవసరమైన ప్రతిపాదనలు అందచేయాలి ్సందిగా అధికారులను సమీక్ష సమావేశంలో సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా మిషన్? భగీరథ ద్వారా తాగునీరు అందేలా చూడాలని... ఈ విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా తెలిపారు. మెదక్? నియోజకవర్గంలో విద్యుత్తు సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని దీనికై ప్రత్యేకంగా సమ్మర్? యాక్షన్? ప్లాన్?లో రూపొందించిన చర్యలను తక్షణమే చేపట్టాలని... ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా... లోఓల్టేజి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. విద్యుత్తు విషయంలో ఒక్క నిమిషం కూడా కరెంట్? సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని... అందుకు ఎక్కడెక్కడ అదనపు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లు అవసరమో ప్రతిపాదనలు తయారు చేసినట్లయితే వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రోహిత్? రావు సమీక్ష సమావేశంలో వివరించారు. మెదక్?, రామాయంపేట, మున్సిపాలిటీలలో అన్ని గ్రామాల్లో వైకుంఠదామాలు ఉండాలని... ఇప్పటికీ లేనట్లయితే వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు పనులను వేగవంతం చేయాలని ఈ విషయంలో నిధులకు ఎలాంటి కొరతలేదని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో వాటర్? ట్యాంకులలో క్లోరినేషన్? చేయాలని... గుర్రపుడెక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్లానింగ్? నిధుల కింద విద్యాశాఖకు రూ.2 కోట్లు కేటాయించడం జరుగుతుందని ఈ నిధులతో పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించి రానున్న విద్యా సంవత్సరానికి ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో మరిన్ని నిధులు అవసరమైతే సైతం మంజూరయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే సమీక్ష సమావేశంలో తెలిపారు. మెదక్? నియోజకవర్గంలోని మెద క్?, రామాయంపేట మున్సిపాలిటీల్లో దోమల నివారణకు ఫాగింగ్? చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహ రించరాదని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం మెదక్? పట్టణంలోని మెడికల్? కళాశాలలో అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని... ప్రస్తుతం ఉన్న సదుపాయాలకు తోడుగా మరిన్ని వసతులు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే రోహిత్? రావు పేర్కొన్నారు. మెదక్? నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు తాము కృషి చేస్తున్నామని దీనికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని అప్పుడే అభివృద్ధి సాధ్యమ వుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్? రావు వివరించారు. జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్? మాట్లాడుతూ... మెదక్? నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు. ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని అభివృద్ధి పర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పనులు చేపట్టినట్లయితే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని కలెక్టర్? రాహుల్? రాజ్? సమావేశంలో స్పష్టం చేశారు. డీఆర్?డీవో శ్రీనివాస్? రావు,, జడ్పీ సీఈవో, పంచా యతీరాజ్?, ఆర్? అండ్? బీ, మిషన్? భగీరథ, వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్? అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పొగసూరుతున్న పొగరాయుళ్ల బతుకులు

**(12 మార్చి "నేషనల్ నో స్మోకింగ్ డే" సందర్భంగా)**

అత్యధిక మరణాలకు కారణంగా నిలుస్తున్న పొగ తాగడమనే దులవాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 12 మార్చిన "నేషనల్ నో స్మోకింగ్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఊపిరితిత్తులకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధులు, శరీరంలో ప్రాణ వాయువు మోతాదులు తగ్గడం, బిపీ/స్ట్రోక్ లాంటి హృద్రోగాలకు దారి తీస్తున్న పొగ తాగడమనే దురలవాటు బారిన పడిన మిలియన్ల ప్రజలు మరణం అంచున తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం, కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం, కుటుంబ సభ్యులు అనాధలుగా మారడం లాంటి ప్రతికూలతలు పొగరాయుళ్లను వెంటాడుతున్నాయి. పొగ తాగడాన్ని క్రమంగా తగ్గించడంతో ఫలితంగా సత్వరమే బిపీ, ఊపిరితిత్తులు, గుండె స్పందనలు మెరుగవుతాయి. పొగ మానేస్తే శరీరంలో ప్రమాదకర కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం తగ్గుతూ ఆరోగ్య పునరుద్ధరణకు బాటలు పడతాయి. సిగరెట్లు కాల్చడంతో వేల సంఖ్యలో రసాయనాలు విడుదల అయినప్పటికీ అందులో 70 వరకు ప్రమాదకర రసాయనాలు (కర్బన రసాయనాలు, క్యాన్సర్ కారకాలు, లోహాలు, వాయువులు, నికోటిన్, తార్ లాంటివి) ప్రాణాంతకమైనవి ఉన్నట్లు గుర్తించారు. నేషనల్ నో స్మోకింగ్ డే-2025 పొగ తాగడమనే దురలవాటు తీవ్ర ప్రభావాలను దృష్టిలో పెట్టుకొన్న ప్రపంచ పౌర సమాజం 1984 నుంచి ప్రతి ఏట 2వ బుధవారం రోజున విశ్వవ్యాప్తంగా "నేషనల్ నో స్మోకింగ్ డే" పాటించడం కొనసాగుతున్నది. పొగను వదిలితే ఆరోగ్యం మెరుగవుతుందనే నినాదాన్ని క్రిందటి స్థాయి వరకు ప్రచారం చేయడం నేటి అవసరంగా భావించాలి. ప్రత్యక్షంగా పొగ తాగడంతో పాటు పొగరాయుళ్లతో పాటు వారు వదిలే పొగను పీల్చే సెకండ్ హాండ్ స్మోకర్స్ కూడా పొగ తాగినట్లుగా, అనారోగ్యం పాలు అవుతారని భావించాలి. పొగ తాగడం ప్రాణాంతకం కావడంతో బహిరంగ ప్రదేశాల్లో స్మోకింగ్ నిషేధం విధించబడడం సముచిత నిర్ణయంగా కొనియాడాలి. పొగ తాగడంవల్ల ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ సంభావ్యత పెరుగుతుందని పొగరాయుళ్లు గమనించాలి. పొగ తాగడం వల్ల జీర్ణనాళం, మూత్రపిండాలు, కాలేయం, యూరినరీ బ్లాడర్ లాంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతినడం ఖాయమని తేలింది. విజ్ఞప్తులను విందాం – నో స్మోకింగ్‌ను అమలు చేద్దాం: 2025 నేషనల్ నో స్మోకింగ్ డే ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్" లేదా "విజ్ఞప్తులను విందాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. పొగ తాగడమనే దురలవాటు వల్ల వ్యక్తి జీవితకాలం కనీసం 10 ఏండ్లు తగ్గుతుందని తేలడం ప్రమాద హెచ్చరికగా భావించాలి. స్టైల్‌గా పొగ పీల్చడం వల్ల అనారోగ్యాలు, ఆర్థిక భారం, ఆసుపత్రి బిల్లులు, సమాజంలో చెడు పేరు, కుటుంబాల్లో చీకట్లతో పాటు చివరికి అకాల మరణం లాంటివి ఉచితంగా వస్తాయని పొగరాయుళ్లు బుద్ధి తెచ్చుకోవాలి. పొగ తాగడం వల్ల చికాకు లేదా ఇర్రిటేషన్, పొగ పట్ల తీవ్రమైన కోరిక, చంచలత్వం, నిద్రలేమి లాంటి రోగ లక్షణాలు బయట పడడం, తర్వాత తీవ్రమైన ఊపిరితిత్తులు, హృద్రోగాలు, శ్వాస క్రియ రోగాలకు దారి తీస్తుంది. "పొగకు స్వస్తి పలుకుదాం – కొత్త జీవితాలను ప్రారంభిద్దాం" అంటూ శారీరక మానసిక ఆరోగ్యాలను ఆహ్వానిస్తూ, తన కోసమే కాదు తనను నమ్మిన వారి కోసం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుందాం. మన ప్రాణాలు తీయక ముందే మనమే పొగకు విడాకులిద్దాం. పొగకు లొంగకుండా మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగ దురలవాటు డబ్బుతో ముడిపడింది కాదని, కుటుంబ జీవితాలతో సంబంధాన్ని పెనవేసుకుందని తెలుసుకోవాలి. పొగను వదిలితే నీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మరువరాదు. తమ బతుకులు పొగసూరక ముందే బుద్ధి తెచ్చుకొని పొగకు 'నో' చెబుదాం, ఆరోగ్యకర జీవితానికి 'ఎస్' చెబుదాం. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పోలీస్ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నేత సమద్ నవాబ్

**కరీంనగర్ మార్చి 11**
కరీంనగర్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలం ను టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తామని సమద్ నవాబ్ చెప్పారు. పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి బలం



**- ప్రతి కార్యకర్తకు అండగా నిలబడదాం**
**- గ్రామ స్థాయిలో నాయకులుగా తయారు చేద్దాం**
**- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**
**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం**
**- అసెంబ్లీ పూర్తికాగానే అభివృద్ధి పనులకు ఎస్డిఎఫ్ నిధులు- మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ - మినిస్టర్ క్వార్టర్స్ లో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం- హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు :** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం అని, ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, సీనియర్ నాయకులతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విరివిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి వాడలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సేకరించి తీసుకురావాలని కోరారు. అసెంబ్లీ పూర్తవుగానే ఎస్డిఎఫ్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల పనులను కార్యకర్తలకే కేటాయించేలా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంచార్జిలు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని ప్రతి నాయకుడు కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పించి వారిని నాయకులుగా తయారు చేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తే ప్రజల మద్దతు లభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం

# ఘనంగా శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ సంబరాలు





**కరీంనగర్ :**స్థానిక ముకరంపుర లోని శ్రీ చైతన్య ఐపీఎల్ పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలు చింతకుంటలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరిగాయని పాఠశాలల ఏజీఎం ఎం.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ జోన్ లోని లోకల్ లో గల ఏడు బ్రాంచ్ ల విద్యార్థులు సుమారు 5000 మంది మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు పాల్గొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎంతగానో దోహ దపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ జోన్ లోని లోకల్ లో గల ఏడు బ్రాంచ్ ల విద్యార్థులు సుమారు 5000 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాలలకు కోఆర్డినేటర్ పి.ప్రవీణ్, ప్రిన్సిపల్ ఎం.సునీల్ కాంత్ ఐపీఎల్ ఇంచార్జ్ జె.మోహన్, ఏవో మనోహర్ రెడ్డి, మరియు అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విడాకుల రూమర్స్ చాహల్‌తో ఉన్న ఫొటోలను రీస్టోర్ చేసిన ధనశ్రీ

టీమ్ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ దంపతులు విడిపోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. వీరిద్దరికీ విడాకులు కూడా మంజూరైనట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. ఈ విడాకుల రూమర్స్ వేళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. తన భర్త చాహల్‌తో ఉన్న ఫొటోలను ధనశ్రీ రీస్టోర్ చేసింది దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ తో కలిసి చాహల్ వీక్షించిన విషయం తెలిసిందే. ఇది జరిగిన రెండు రోజుల తర్వాత చాహల్‌తో ఉన్న ఫొటోలను ధనశ్రీ రీస్టోర్ చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. దంత వైద్యురాలైన ధనశ్రీ 2020 డిసెంబర్ 22న పెండ్లి చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్‌మీడియా ఇన ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది ధనశ్రీ. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఇటీవలే ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' నేమ్‌ను తీసేయడంతో పాటు ఫొటోలను కూడా సోషల్ మీడియా నుంచి తొలగించింది. దీంతో



ఈ జంట విడాకులు తీసుకోబోతోందంటూ పుకార్లు వ్యాపించాయి. ఆ తర్వాత చాహల్ సైతం 'న్యూ లైఫ్ లోడెడ్' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చాడు. దీంతో వీరు విడాకులు తీసుకోవడం ఖాయం అని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే వీరు తమ సోషల్ మీడియా ఖాతాలో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకో వడంతో ఆ వార్తలకు మరింత ఆజ్యంపో సిన ట్లైంది. ఈ క్రమంలోనే తాజాగా వీరిద్దరికీ విడా కులు మంజూరైనట్లు వార్తలు గుప్పు మన్నాయి. ధనశ్రీ-చాహల్ జంట ఇటీవలే కోర్టుకు హాజరైనట్లు జాతీయ మీడియా పేర్కొ ంది. తొలుత ఈ ఇద్దరికి 45నిమిషాల పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జీ విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నట్లు నివేదించింది. పరస్పర అంగీకారంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుపడంతో జడ్జీ విడాకులకు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. ఇక ఇదే సమయంలో చాహల్, ధనశ్రీ తమ సోషల్‌మీడియా అకౌంట్లలో తమదైన శైలిలో పోస్టులు పెట్టడం కూడా ఈ వార్తలకు ఆజ్యం పోసినట్లైంది. ఇదిలా ఉండగా.. విడాకుల రూమర్స్ వేళ చాహల్ ఓ అమ్మాయితో కనిపించడం చర్చకు దారితీసింది. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ‌తో కలిసి చాహల్ వీక్షించారు. స్టేడియంలో ఇద్దరూ ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ధనశ్రీవర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. 'మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే' అంటూ ఆమె రాసుకొచ్చింది. ఈ పోస్టుకు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. విడాకుల వార్తల విషయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌కు ఆమెఇలా స్పందించిందంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# తొలి ఐసీసీ టోర్నీని నెగ్గిన గౌతమ్ గంభీర్ విమర్శలకులకు సమాధానం ఇచ్చిన హెడ్‌కోచ్


రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు 12 సంవత్సరాల తర్వాత ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలిచింది. ఎనిమిది నెలల్లోనే వరుసగా రెండో ఐసీసీ టైటిల్‌ను సాధించింది. గతేడాది జూన్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి టీ20 ప్రపంచకప్‌ని నెగ్గిన విషయం తెలిసిందే. ఆ సమయంలో టీమిండియా హెడ్‌కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉన్నాడు. భారత్‌ను విశ్వవిజేతగా నిలిపిన తర్వాత పదవి నుంచి వైదొలిగాడు. గౌతమ్ గంభీర్ హెడ్‌కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. గంభీర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నాడనే విమర్శలు వచ్చాయి. కోచింగ్ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తారు. అతని పర్యవేక్షణలోనే టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను సాధించింది. అజేయంగా నిలిచిన భారత్‌ఎన్నో విమర్శల మధ్య టీమిండియా గంభీర్ పర్యవేక్షణలో చాంపియన్స్ ట్రోఫీ కోసం బరిలోకి దిగింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా లేకుండానే దుబాయికి చేరుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడ్డ బుమ్రా.. కోలుకోలేకపోయాడు. దాంతో టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. బుమ్రా లేకపోవడంతో చాలా మంది మాజీలు సైతం భారత్ ఫైనల్‌కు చేరుతుందా? అనే సందేహాలు వ్యక్తం చేశారు. కానీ, బంగ్లాదేశ్‌పై అద్భుత విజయాన్ని నమోదు చేసిన టీమిండియా.. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను మట్టికరిపించింది. న్యూజిలాండ్‌ను ఓడించి సెమీస్‌కు చేరుకుంది. సెమీస్‌లో ఆస్ట్రేలియాను మట్టికరిపించి.. ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్‌లో అటు బౌలింగ్, బ్యాటింగ్‌లోనూ రాణించి చాంపియన్స్ ట్రోఫీని రోహిత్ సేన గెలిచింది. గంభీర్ నాయకత్వంలో తొలి ఐసీసీ టైటిల్‌చాంపియన్స్ ట్రోఫీలో తొలి రెండు మ్యాచుల్లో భారత్ తుది జట్టులో హర్షిత్ రాణాకు అవకాశంకల్పించింది. కానీ, న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో హర్షిత్ రాణా స్థానంలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి చాన్స్ ఇచ్చింది. ఆ మ్యాచ్‌లో నలుగురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగింది. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. అయితే, న్యూజిలాండ్‌పై విజయం సాధించడంలో స్పిన్నర్లు కీలకపాత్ర పోషించారు. వరుణ్ ఐదు వికెట్లు పడగొట్టాడు. గ్రూప్ దశలో భారత్ అజేయంగా నిలిచింది. సెమీఫైనల్స్‌లో ఆస్ట్రేలియాను ధీటుగా ఎదుర్కొంది. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓడించిన ఆసిస్ జట్టును తాజాగా ఓడించి ప్రతీకారం తీర్చుకుంది టీమిండియా. ఈ



మ్యాచ్‌కు సైతం భారత జట్టు ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగి.. అద్భుతమైన ప్రదర్శన చేసి ఫైనల్‌కు చేరింది. గత ఏడు నెలల్లో గంభీర్‌పై ఎన్నో విమర్శలు వచ్చాయి. కానీ, తన పర్యవేక్షణలోనే టీమిండియా తొలి ఐసీసీ టైటిల్‌ను సాధించడంలో విజయవంతమైంది. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గంభీర్‌ని బీసీసీఐ కోచ్‌గా నియమించింది. గంభీర్ కోచింగ్ శైలి.. ద్రవిడ్‌కు భిన్నంగా ఉండడంతో.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లతో సంబంధాలు ఎలా ఉంటాయన్న చర్చలు మొదలయ్యాయి. కొద్దికాలంలోనే గంభీర్ నైపుణ్యం.. కోచింగ్ నైపుణ్యం, అతని సపోర్టింగ్ స్టాఫ్ విషయంలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. టీ20 జట్టులో భారీగా మార్పులు..గత సంవత్సరం జూలైలో గంభీర్ భారత జట్టు హెడ్‌కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ద్రవిడ్ పదవీకాలంలో భారతదేశం టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను సాధించింది. ఆ తర్వాత గంభీర్ బాధ్యతలు స్వీకరించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ ఫార్మాట్‌లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. హార్దిక్ పాండ్యాకు టీ20 సారథిగా నియమిస్తారని వార్తలు రాగా.. చివరి నిమిషంలో సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ వరించింది. ఇది అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ నిర్ణయంతోనే టీమిండియాలో గంభీర్ శకం మొదలైంది.. సూర్యకు కెప్టెన్సీ రావడంలో గంభీర్ కీలకపాత్ర పోషించాడని ప్రచారం జరిగింది. లంకతో విజయవంతో మొదలైనా.. వన్డేల్లో ఓటమి..గంభీర్ పదవీకాలం శ్రీలంక పర్యటనతో మొదలైంది. లంక పర్యటనలో భారత జట్టు మూడు టీ20లు, వన్డేలు ఆడాల్సి వచ్చింది. సూర్యకుమార్‌నాయకత్వంలో భారత్ అద్భుతంగా రాణించింది. శ్రీలంకపై టీ20 సిరీస్‌ను 3-0తో గెలుచుకుంది. అయితే, వన్డేల విషయానికి వస్తే రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ నాయకత్వంలో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. వన్డే సిరీస్‌లో లంక 2-0 తేడాతో టీంమిండియాను ఓడించింది. శ్రీలంక గడ్డపై జరిగిన ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో భారత్ 26 సంవత్సరాల తర్వాత తొలి సిరీస్‌ను కోల్పోయింది. వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో గంభీర్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ద్రవిడ్‌తో పోలుస్తూ వచ్చారు. లంక సిరీస్ తర్వాత టీమిండియాకు నెల రోజుల విరామం దొరికింది. సెప్టెంబర్ - జనవరి మధ్య భారత్ పది టెస్టులు ఆడింది. ఇందులో ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ 2023-25 సైకిల్‌లో ఫైనల్ చేరుకోవడం, బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లు ఉన్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టుల్లో ఘోర పరాజయం..స్వదేశంలో బంగ్లాదేశ్‌తో భారత్ టెస్టులు ఆడింది. రెండు టెస్టుల సిరీస్‌ను 2-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. గంభీర్ మార్గదర్శకత్వంలో భారత మొదటి టెస్ట్ సిరీస్‌ను గెలిచింది. భారతదేశం న్యూజిలాండ్‌ను ఎదుర్కొంది. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత జట్టు స్వదేశంలో దారుణమైన ఆట తీరుతో స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. కివీస్ జట్టు సొంత మైదానంలో భారత్‌ను 0-3 తేడాతో ఓడించింది. ఈ ఓటమితో భారత్ ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ కష్టతరంగా మారింది. ఆ తర్వాత నవంబర్‌లో టీమిండియా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించింది.

# కేంద్ర క్రీడా శాఖ కీలక నిర్ణయం పై సస్పెన్షన్ ఎత్తివేత


కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్ల నిర్వహణకు, అంతర్జాతీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది. కాగా,కి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధించిన విషయం తెలిసిందే. సంజయ్ సింగ్ డబ్ల్యూఎఫ్ఐ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం అండర్-15, అండర్-20 జాతీయ పోటీలను ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రెజ్లర్లు పోటీలకు సిద్ధమయ్యేందుకు సమయం ఇవ్వకుండా ప్రకటన వెలువరించిన కారణంగా కొత్త కార్యవర్గంపై వేటు వేసింది. క్రీడా శాఖ విధివిధానాలను అమలు చేయలేదనే



కారణంతో తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని 2023, డిసెంబర్ 24న క్రీడా శాఖ వెల్లడించింది. అయితే, ప్రస్తుతం దిద్దుబాటు చర్యలు తీసుకున్న కారణంగానే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు క్రీడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# త్వరలోనే ఐపీఎల్ ఇంకా కెప్టెన్‌ను ప్రకటించని ఢిల్లీ క్యాపిటల్స్ రేసులో ఆ ఇద్దరు

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిసింది. టైటిల్ గెలిచి తర్వాత భారత జట్టు ఆటగాళ్లు స్వదేశానికి తిరిగి వచ్చారు. ప్రస్తుతం అందరి దృష్టిలో మార్చి 22 నుంచి మొదలయ్యే ఐపీఎల్-2025 సీజన్‌పై ఉన్నది. చాంపియన్స్ ట్రోఫీలో అందరూ భారత జట్టు ప్లేయర్స్ కలిసికట్టుగా ఆడగా.. వారంతా విడిపోయి వారివారి జట్ల తరఫున బరిలోకి దిగనున్నారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ సారి చాలాజట్లు కొత్తగా కనిపించనున్నాయి. కొన్ని జట్లు కొత్త కెప్టెన్లు వచ్చారు. కానీ, ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఇప్పటి వరకు తమ జట్టు కెప్టెన్ ఎవరు? అన్నది ప్రకటించలేదు. గత సీజన్ వరకు రిషబ్ పంత్ ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా పని చేశాడు. ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ అతని వేలంలో దక్కించుకుంది. కెప్టెన్ రేసులో అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్‌భారత జట్టులో కీలక సభ్యులైన ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, వికెట్ కీపర్.. బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ ఢిల్లీ కెప్టెన్సీ రేసులో ఉన్నారు. రాహుల్ గత సీజన్ వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా పని చేశాడు. ఈ సారి ఢిల్లీ తరఫున ఆడనున్నాయి. త్వరలోనే ఐపీఎల్ 18వ సీజన్ మొదలు కానున్నది. ఈ క్రమంలో త్వరలోనే ఢిల్లీ ఫ్రాంచైజీ కెప్టెన్‌ని ప్రకటించే అవకాశం ఉందని బావిస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తొలి రెండు మ్యాచుల కోసం విశాఖపట్నం వెళ్లే




ముందు.. ఢిల్లీలోనే శిక్షణ కమ్ ప్రాక్టీస్ శిబిరాన్ని నిర్వహిస్తుంది. అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, దక్షిణాఫ్రికా ఆటగాడు ట్రిస్టాన్ స్టబ్స్, ఆస్ట్రేలియన్ ప్లేయర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, మిచెల్ స్టార్క్ మార్చి 17-18 తేదీల్లో విశాఖపట్నంలో జట్టుతో చేరుతారు. రాహుల్ భార్య అతియాశెట్టి త్వరలోనే ఓ బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ క్రమంలో ఐపీఎల్ ప్రారంభ సమయంలోనే రాహుల్ కుటుంబంలోకి కొత్త సభ్యుడు చేరనున్న క్రమంలో.. ఐపీఎల్‌లో కొటి, రెండు మ్యాచులకు దూరమయ్యే అవకాశం కనిపిస్తుంది. రాహుల్ కంటే అక్షర్ వైపే..ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రేసులో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ముందున్నాడు. రాహుల్ కంటే అతనికే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్షర్ 150 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. దాదాపు 131 స్ట్రయిక్ రేట్‌తో 1,653 పరుగులు చేశాడు. 7.28 ఎకానమీ రేట్‌తో 123 వికెట్లు పడగొట్టాడు. అయితే, రాహుల్ గత కొన్ని సంవత్సరాలుగా ఐపీఎల్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. గతంలోనూ పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌కు నాయకత్వం వహించిన అనుభవం ఉన్నది. రాహుల్ కెప్టెన్సీలో లక్నో జట్టు రెండుసార్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఇక రాహుల్.. 134 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 4,683 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు కూడా ఉన్నాయి.

# వేదికపై మమ్మల్నెందుకు పిలువలేదు?

**దుబాయ్ :** చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులు కలిగినప్పటికీ ఫైనల్‌ను తమ దేశంలో నిర్వహించుకోలేకపోయామనే బాధలో ఉన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కు మరో అవమానం ఎదురైంది. ఫైనల్ ముగిసిన తర్వాత నిర్వహించిన ప్రెజెంటేషన్ సెర్మనీలో భాగంగా వేదికపై పీసీబీ నుంచి ఒక్క ప్రతినిధీ లేకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. దీనిపై పీసీబీ.. ఐసీసీ తీరుపై అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. స్టేజీపై ఐసీసీ చైర్మన్ జై షా, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా, న్యూజిలాండ్ క్రికెట్ సీఈవో రోజర్ ట్వోజ్ ఉన్నారు. పీసీబీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీ పార్లమెంటు సమావేశాల కారణంగా దుబాయ్‌కు వెళ్లలేదు. కానీ పీసీబీ సీఈవో సుమైర్ అహ్మద్ సయ్యిద్‌తో పాటు పీసీబీ డైరెక్టర్ ఉస్మాన్ వహలా దుబాయ్‌లోనే ఉన్నప్పటికీ వారిని ఆహ్వానించలేదు. దీనిపై పాక్ మాజీ క్రికెటర్లు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఐసీసీ, పీసీబీ సీఈవోకు సమాచార లోపం వల్ల ఇలా జరిగిందని వార్తలు వినిపిస్తున్నాయి. ఐసీసీ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. 'నఖ్వీ దుబాయ్‌కు



రాలేదు. ఆతిథ్య దేశ బోర్డు తరఫున హెడ్ (అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, చైర్మన్, సీఈవో)ను మాత్రమే మేం అవార్డుల కార్యక్రమానికి పిలిచాం' అని చెబుతున్నప్పటికీ అక్కడే ఉన్న సుమైర్, ఉస్మాన్‌ను ఎందుకు పిలవలేదనేది పీసీబీ వాదనగా ఉంది. భారత్ ట్రోఫీ గెలవడం వల్లే పాక్ ప్రతినిధులు వేదికపైకి రాలేదన్న గుసగుసలూ వినిపిస్తున్నాయి. ఇక పోడియంపై ప్రతినిధి లేకపోవడంతో పాటు భారత్, బంగ్లాదేశ్ మ్యాచ్‌లో చాంపియన్స్ ట్రోఫీ లోగోను బ్రాడ్‌కాస్టర్లు మార్చడం.. ఆసీస్-ఇంగ్లండ్ మధ్య లీగ్ మ్యాచ్‌లో భారత జాతీయ గీతం వినిపించడంపై పీసీబీ గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది.

# 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరి అమెరికా మార్కెట్ కుదేలు

**న్యూయార్క్:** ట్రంప్ ఇచ్చిన షాక్‌తో ఇన్వెస్టర్లు భయపడ్డారు. దీంతో వాళ్లు మార్కెట్ షేర్లను అమ్మేసుకున్నారు. సోమవారం వాల్ స్ట్రీట్‌లో సుమారు నాలుగు ట్రిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. యూఎస్ స్టాక్ మార్కెట్ల నుంచి 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరైపోయాయి. ట్రంప్ ఆర్థిక విధానాల వల్ల మార్కెట్లు షేక్ అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వాల్ స్ట్రీట్‌కు చెందిన అన్ని ప్రధాన ఇండెక్స్‌లు సోమవారం ట్రేడింగ్‌లో వడిదిడుకులు ఎదుర్కొన్నాయి. డౌ, ఎస్ అండ్ పీ 500, నాక్‌డాక్ మార్కె ట్లు.. తీవ్ర వత్తిడికి లోన య్యాయి. డౌ ఇండెక్స్ ట్రేడింగ్‌లో సుమారు 890 పాయింట్లు తక్కువ వద్ద ముగిసింది. ఇక ఎస్ అండ్ పీ 500.. 2.7 శాతం తక్కువ ట్రేడ్ అయ్యింది. టెకీ కంపెనీలు ఉండే నాస్‌డాక్ 4 శాతం నష్టపోయినట్లు తెలుస్తోంది.



# రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి

**ముంబై.:** రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, టారిఫ్ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతోపాటు విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటంతో దేశీయ కరెన్సీ విలువ సోమవారం ఒకేరోజు 36 పైసలు పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ వారం కనిష్ఠ స్థాయి 87.31కి జారుకున్నది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు పతనం చెందడంతో కరెన్సీ మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరాశపరిచిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 87.24 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీఎక్సేంజ్ రేటు ఇంట్రాడేలో 87.36 కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 36 పైసలు నష్టపోయి 87.31 వద్ద స్థిరపడింది. గత నెల 25న రూపాయి ఒకేరోజు 47 పైసలు నష్టపోయిన విషయం తెలిసిందే. దీనితర్వాత ఈరోజు అత్యధికంగా పడిపోయింది. డాలర్‌తో పాటు



మిగతా ఆరు కరెన్సీలు కూడా పతనం చెందాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంటాయిల్ స్వల్పంగా పెరిగి 70.56 డాలర్లు పలుకగా, సెన్సెక్స్ 217.41 పాయింట్లు కోల్పోయింది. దీంతో ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు(ఎఫ్ఐఐ)లు రూ.485.41 కోట్ల పెట్టుబడులను వెనక్కితీసుకున్నారుమళ్లీ నష్టాల్లోకి మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. పడిపోయింది. మరో సూచీ నిఫ్టీ సైతం 92.20 పాయింట్లు కోల్పోయి 22,460.30 వద్ద స్థిరపడింది. దీంతో మదుపరులు రూ.4 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. బీఎస్ఈలో లిట్కాస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.4,43,269.25 కోట్లు కరిగిపోయి రూ.3,93,85,818.73 కోట్లు( 4.51 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వైరలవుతున్న జూనియర్ ఎన్టీఆర్ కొత్త లుక్

ఇటీవల దేవర సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ . అయితే తారక్ తన సినిమా సినిమాకి లుక్‌ని మారుస్తూ వస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల అభిరుచులకు అనుగుణంగా సినిమా సినిమాకి మేకోవర్ మార్చుకుంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఇప్పటికే వార్ 2 కోసం ప్రత్యేక లుక్‌లో ఉన్న తారక్ ప్రశాంత్ నీల్‌తో రాబోతున్న డ్రాగన్ ప్రాజెక్ట్ కోసం కొత్త లుక్ ట్రై చేస్తున్నాడు. అయితే తారక్ తాజాగా ఎవరూ



ఊహించని లుక్‌తోకనిపించాడు.అభిమానుల అభిరుచులకు స్టైలిష్ క్రాఫ్, గ డ్డం, గాగుల్స్‌తో బ్లాక్ జీన్స్ ట్రౌజర్ వేసుకుని ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా కెమెరాకు ఫోజు లిచ్చాడు తాం బంధించిన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ వార్2 షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. రోషన్ హీరోగా నటిస్తున్నాడు.


# ఈ సమ్మర్ బీభత్సమే.. క్రేజీ సినిమాలన్నీ ఈ రెండు నెలల్లోనే




టాలీవుడ్ నుంచి అగ్ర హీరోల సినిమాలు విడుదల కాక రెండు నెలలు గడుస్తుంది. సంక్రాంతికి రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌తో పాటు బాలకృష్ణ డాకు మహారాజ్, వెంకటేశ్ సంక్రాంతికి వస్తున్నాం చిత్రాల తర్వాత ఒక పెద్ద సినిమా కూడా విడుదల కాలేదు. దీంతో ఈ ఏడాది చూపులన్నీ సమ్మర్ పైనే పడ్డాయి. ఎందుకంటే ఈ సమ్మర్‌లోనే స్టార్ నటుల సినిమాలు రాబోతున్నాయి. ఇందులో పవన్ కళ్యాణ్‌తో పాటు విజయ్ దేవరకొండ, నాని, నితిన్, ప్రభాస్, మంచు విష్ణు, అక్కినేని నాగార్జున తదితరులు ఈ సమ్మర్‌కి థియేటర్‌లో సందడి చేయబోతున్నారు. అయితే వీరు నటించే సినిమాలేంటో ఒకసారి చూసుకుంటే..!నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. సమ్మర్‌లో వస్తున్న క్రేజీ సినిమాలలో ఈ చిత్రం ఒకటి. పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అయిన తర్వాత ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రం 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.హీరో నితిన్ , వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్‌భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు.టాలీవుడ్ టాప్ ప్రోడక్షన్ హౌజ్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి వస్తున్న తాజా ఎంటర్‌టైనర్ మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా.. మార్చి 28, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే హరిహర వీరమల్లుతో పాటు రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలు ఒకే సమయంలో విడుదల కానుండటంతో బాక్సాఫీస్ వద్ద పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది.డీజే టిల్లు' టిల్లు 2 చిత్రాలతో తనకంటూ స్టార్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. అయితే సిద్ధు తాజాగా నటిస్తున్న చిత్రం జాక్ . బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. స్పై థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. చాలా రోజుల తర్వాత భాస్కర్ దర్శకత్వంలో సినిమా







వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ క్రిష్ ఈ సినిమకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. దమంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. నాస్తికుడిగా ఉన్న కన్నప్ప శివ భక్తుడిగా ఎలా మారాడు అనే కథతో ఈ సినిమా రాబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.నాని ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం హిట్ ది థర్డ్ కేస్ నాని బ్యానర్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో హిట్‌తో పాటు హిట్ 2 రాగా రెండు బ్లాక్ బస్టర్‌లు అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి 3వ భాగం రాబోతుంది. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రానుండగా.. ఇందులో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. ఈ చిత్రం మే 01న ప్రేక్షకుల ముందుకు రానుంది.పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం వస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమా వాయిదా పడబోతున్నట్లు తెలుస్తుంది. షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటం వలన సమ్మర్ నుంచి వింటర్‌కి ఈ సినిమా షిఫ్ట్ అవ్వబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ



విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం వస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమా వాయిదా పడబోతున్నట్లు తెలుస్తుంది. షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటం వలన సమ్మర్ నుంచి వింటర్‌కి ఈ సినిమా షిఫ్ట్ అవ్వబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'కుబేర'. క్లాసిక్ సినిమాలు దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా.. టాలీవుడ్ అగ్ర నటుడు అక్కినేని నాగార్జున కీలక పాత్రలో ఈ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా సమ్మర్ కానుకగా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావుతో కలిసి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాడు.

# అల్లు అర్జున్ కేసు మా సినిమాకు బాగా ఉపయోగపడింది : ప్రియదర్శి

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ సినిమా విడుదల సమయంలో సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలటా జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై కేసు నమోదు అవ్వగా.. హైకోర్టు అతడికి బెయిల్‌ను మంజూరు చేసింది. ఇదిలావుంటే ఈ సినిమాలో జరిగిన తొక్కిసలాట కేసు మా సినిమాకు బాగా ఉపయోగపడిందని తెలిపాడు నటుడు ప్రియదర్శి. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'కోర్ట్–స్టేట్ వర్సెస్ ఏ నో బడీ' రామ్‌జగదీష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. హీరో నాని సమర్పకుడు వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమో షన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు ప్రియదర్శి ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. పుష్ప 2 ది రూల్ ఘ టనలో అల్లు అరెస్ట్ అవ్వగా.. ఈ కేసు




మాకు బాగా ఉపయోగపడిందని తెలి పాడు ప్రియదర్శి. అల్లు అర్జున్ బెయిల్‌కి సం బంధించి ఈ కేసు విచారణలో న్యాయవాది నిరంజన్ రెడ్డి ఉపయోగించిన భాషను 'కోర్ట్' చిత్ర బృందం, కోర్ట్ సినిమాలోని డబ్బిం గ్‌ను మరింత సహజంగా తీర్చిదిద్దినట్లు తెలిపాడు.

## రీఎంట్రీకి సిద్ధమైన రంభ క్లారిటీ ఇచ్చిన తమిళ నిర్మాత

ముప్పై ఏళ్ళ క్రితం 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది రంభ. తొలి సినిమానే రంభకు తిరుగులేని క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆ తర్వాత సూపర్ కృష్ణ, చిరంజీవి, సల్మాన్ ఖాన్, రజనీకాంత్, విజయ్, తదితర అగ్ర నటులతో నటించింది ఈ భామ. అయితే కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమ వుతున్నారు. ఈ విషయంపై ప్రముఖ తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో స్పందించారు.రంభ మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంభ ఆర్థికంగా ప్రస్తుతం స్థిరంగా ఉన్నారు. ఆమె భర్త కూడా



ఒక ప్రముఖ వ్యాపారి. అయితే అతడు కొన్ని రోజుల క్రితం నన్ను కలిసినప్పుడు రంభకు ఒక గొప్ప సినిమా ప్రాజెక్ట్‌లో అవకాశం కల్పించమని కోరారు. అటువంటి అవకాశం దొరికితే ఆమెను తప్పక సంప్రదిస్తానని ఆయనకు హామీ ఇచ్చాను అని తెలి పారు. ఈ విష యంతో, ఈ నటి త్వరలో సినీ రం గంలోకి మళ్లీ అడుగు పెడుతుందని అభిమానులు ఆశి స్తున్నారు. మరోవైపు రీ ఎంట్రీపై రంభ మాట్లాడుతూ సినీర ంగంలోకి పునరాగమనానికి ఇదే సరైన సమయం అనుకుంటున్నా. నా వయ సుకు తగినట్లు చాలెంజింగ్ రోల్స్ చేయడానికి సిద్ధంగా ఉన్నా. మంచి పాత్రల ద్వారా తిరిగి ప్రేక్షకుల అభిమానం సం పాదించు కోవాలనుకుంటున్నా అని చెప్పింది

## నాలుగు రోజుల్లో రూ.10 కోట్లు టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'ఛావా' విధ్వంసం

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన 'ఛావా' సినిమా బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం 2025 ఫిబ్రవరి 14న విడుదలై సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా.. కేవలం హిందీలోనే రూ.450 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను తాజాగా తెలుగులో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ గీతా ఆర్ట్స్ బ్యానర్ ఈ సినిమాను తెలుగులో మార్చి 07న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది.హిందీలో భారీ విజయం దక్కించుకున్న ఈ సినిమా తెలుగులో కూడా మంచి టాక్ సొంతం చేసుకుంది. దీంతో తెలుగులో కూడా బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా కాసుల వర్షం కురిపిస్తోంది. రిలీజైన కేవలం నాలుగు రోజుల్లోనే 10.91 కోట్లు వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం తాజాగా




ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. మరోవైపు ఈ విజయం బాలీవుడ్ చిత్రాల తెలుగు వెర్షన్లకు కొత్త ఊపిరి పోస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో హీరో విక్కీ కౌశల్ శంభాజీ మహారాజ్?గా నటించగా.. అతడి భార్య యేసుబాయి పాత్రలో రష్మిక మంధన్నా నటించింది. మొగల్ చక్రవర్తి ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా నటించారు.

# ముచ్చటగా మూడోసారి నందినిరెడ్డితో సామ్ కొత్త ప్రాజెక్ట్

స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రోడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.సినిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్



ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది

## హృతిక్ రోషన్‌కి గాయ ఆగిన 'వార్ 2' షూటింగ్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం వార్ 2. ఈ సినిమాలో ఎన్టీఆర్ కీలక పాత్రలో నటిస్తుండగా.. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రానికి అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.మూవీ షూటింగ్‌లో హృతిక్‌కి గాయం అయినట్లు తెలుస్తుంది .ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ౧500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దిం పారు. ఎన్టీఆర్‌తో కలిసి రిహా ర్సల్స్ చేస్తుండగా.. హృతిక్ కాలికి గా యం అయ్యింది. దీంతో ఈ డ్యాన్స్ షూట్ మే నెలకి వాయిదా పడింది. ఆదిత్యా చోప్రా జాన్ అబ్రహాం, కియారా అద్వానీ కీలక పాత్రలలో నటిస్తున్నారు.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861